# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :121 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 06-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయం సరైంది కాదు

దేవరుప్పుల: జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం దళితవాడలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం రాజకీయ రంగు పూలుముకుంది. వివరాల్లోకి వెళితే.. ఆ విగ్రహాన్ని బీఆర్ఎస్ నేత చింత రవి ఏర్పాటు చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు విగ్రహానికి పర్మిషన్ లేదని, గ్రామపంచాయతీ సిబ్బందితో కూలగొట్టించేందుకు ప్రయత్నించారు. అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయం చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా విగ్రహాన్ని కూల్చే ప్రయత్నాన్ని మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి విగ్రహాన్ని కూల్చే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్సీలు..



హైదరాబాద్: అధికార కాంగ్రెస్‌లోకి (కాంగ్రెస్) వలసలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం అర్ధరాత్రి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్‌లకు పార్టీ రాష్ట్ర దీపదాస్ మున్షీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో శాసనమండలిలో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 12కు చేరింది. ఇటీవల శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటివరకు భారస నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరినట్లు అయింది.

ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని చేర్చుకోవద్దు..

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఈ నెల 6 లేదా... 9వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న ప్రచారం సామాజిక మాధ్యమాలలో జోరందుకుంది. ఎమ్మెల్యే పార్టీ మారొద్దని జడ్పీచైర్‌పర్సన్ సరిత వర్గం నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం అయింది. ఎమ్మెల్యే ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని కాంగ్రెస్ కార్యకర్త ప్రసాద్ సెల్ టవర్‌పైకి ఎక్కి నిరసన తెలిపారు. ఆయన్ను పార్టీలోకి తీసుకుంటే టవర్ పైనుంచి దూకేస్తానని హెచ్చరించాడు. ఏఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకుని అతడికి నచ్చజెప్పారు. కొద్దిసేపటి తర్వాత కిందికిరాగా దవాఖానకు. అనంతపురానికి చెంది న రహీం, గద్వాలకు చెందిన అనిల్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించా రు. పోలీసులు, అక్కడున్న నాయకులు అప్రమత్తమై అడ్డుకున్నారు. ధరూర్‌లోనూ డీఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, సూరితోపాటు పలువురు కార్యకర్తలు నిరసన తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాల యం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కార్యకర్తలు వినతిపత్రం ఏర్పాటు. కేటీదొడ్డిలోనూ నాయకులు ఆనంద్‌గౌడ్, శ్రీను, విష్ణు, గోవర్దన్, వేషాద్రి, ముప్ప నాయక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## హత్రాస్‌లో రాహుల్ గాంధీ.. బాధిత కుటుంబాలకు పరామర్శ

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌ఘటనలో (హత్రాస్ తొక్కిసలాట) దుర్వినియోగమైన వారి కుటుంబాలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (రాహుల్ గాంధీ) పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పార్లమెంటులో లేవనెత్తుతామని చెప్పారు. ఈ నెల 2న హత్రాస్ నిర్వహించిన పూల్‌రాయ్ గ్రామంలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 121 మంది మరణించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం హత్రాస్‌లో బాధిత కుటుంబానికి చెందిన రాహుల్.. ఓదార్చారు. అలీఘర్‌లోని పిలా?నాలో ఛోటే లాల్ భార్య మంజు, ఛోటే లాల్ కుమారుడు పంకజ్, ప్రేమవతి, ప్రమాదంలో మరణించిన విజయ్ సింగ్ భార్య శాంతి దేవి కుటుంబాలను కలుసుకున్నారు. వారిని పరామర్శించారు. కాగా, భోలే బాబా (భోలే బాబా) అనే పేరుతో ఆధ్యాత్మిక ప్రాచుర్యం పొందిన ఓవేత్త హత్రాస్ నిర్వహించిన పూల్‌రాయ్ గ్రామంలో మంగళవారం 'సత్సంగ్' జరిగింది. ఈ వేలాదిగా భక్తులు, అనుచరులు. వారిని ఉద్దేవించి భోలే బాబా తన ప్రవచనాన్ని ఇచ్చారు. కార్యక్రమం పూర్తవుతుండగా ఒక్కసారిగా పెనుగులాట జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీశారు. ఈ కింద పడ్డ వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఊపిరి అందక ఆర్తనాదాలు చేస్తూ చాలామంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఇక, ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ న్యాయ విచారణకు ఆదేశించారు. సత్సంగ్ నిర్వాహకులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారు సాక్ష్యాలను దాచిపెట్టారని, నిబంధనలను ఉల్లంఘించారని. ఇక, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం హత్రాస్‌ను సందర్శించి ఆసుపత్రిలో గాయపడిన వారిని



పరామర్శించారు. ఈ ప్రమాదానికి కారణమైన భోలే బాబా పరారీలో ఉన్న విషయం తెలిసిందే.

పాదాలను తాకే ప్రయత్నంలోనే..

సత్సంగ్ ముగుస్తుండగా తొక్కిసలాట చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. భోలే బాబాగా ఆయనను దగ్గరగా దర్శనం చేసుకునేందుకు, ఆయన పాదాలు తాకేందుకు, ఆయన పాదాలు తాకిన మట్టిని తీసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారని తెలుస్తున్నది. ఈ విధంగానే తొక్కిసలాట అంటున్నారు. నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయలేదని, ఊహించిన దాని కంటే ఎక్కువ రావడం, కార్యక్రమం జరిగిన ప్రాంతంలో నేల చిత్తడిగా మారడం కూడా భక్తులు తొక్కిసలాటకు కారణమని తెలిపారు. కాగా, ఈ ప్రైవేటు కార్యక్రమం బయట స్థానిక అధికార యంత్రాంగం మాత్రం భద్రతా ఏర్పాట్లు చేసిందని, లోపల నిర్వాహకులే ఏర్పాట్లు చేసుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ కుమార్ తెలిపారు.

## ప్రధాని రిషి సునాక్ పార్టీకి ఘోర ఓటమి.. లేబర్ పార్టీ రికార్డు విజయం

బ్రిటన్ :బ్రిటన్ ను 14 ఏళ్ల పాటు అప్రతిహతంగా ఏలిన కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి భంగపాటు తప్పలేదు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను అనుగుణంగానే గురువారం ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయంతో విజయం సాధించింది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీకి సంపూర్ణ ఆధిక్యం దక్కింది.

ఈ పార్టీ మెజార్టీ మార్క్‌ను దాటి 360కి పైగా స్థానాలను సొంతం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లు దాటింది. బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాత్రి 10 గంటలకు వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఈ సారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు. క్రితం సారి 67 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్ పూర్తయిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. కాసేపటికే కౌంటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతం లెక్కింపు కొనసాగుతోంది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి లేబర్ పార్టీ 368 సీట్లు కైవసం చేసుకోగా.. కన్జర్వేటివ్ పార్టీ 87 స్థానాల్లో గెలుపొందింది. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాలి. రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డీఎల్‌పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ కమ్రి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు




స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ రాజకీయ భవితవ్యాన్ని తేల్చే సార్వత్రిక ఎన్నికలుగా వీటిని రాజకీయ పండితులు విశ్లేషించారు. లేబర్ పార్టీ తరఫున కీర్ స్టార్మర్ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ ఓటమిపాలవడం 14 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ఈ పార్టీకి బలమైన ప్రజాదరణ ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా అంతర్గత అస్థిరతను ఎదుర్కొంది. తరచూ ప్రధానులు మారడం.. ప్రభుత్వ నిర్ణయాలపై సొంత నేతల నుంచి విమర్శలు వ్యక్తమవడం కన్జర్వేటివ్ పార్టీని చిక్కుల్లో పడేశాయి. ఇదే సమయంలో ప్రధాని రిషి సునాక్‌పైనా వ్యతిరేకత ఎదురైంది. ఎన్నికల ప్రచారంలో దీన్నే లేబర్ పార్టీ తమ అస్త్రంగా మలుచుకుంది. అస్థిర ప్రభుత్వాన్ని దించేయాలని బలంగా ప్రచారం చేసింది.

## ప్రజాపాలనలో నిరుద్యోగులకు నిరసన తెలిపే హక్కులేదా...



హైదరాబాద్: నిరుద్యోగులు మార్చ్‌లో భాగంగా టీజీపీఎస్‌ను ముట్టడించిన నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు (హరీష్ రావు) ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగ తీరుకు నిరసనగా డిమాండ్ల సాధనే లక్ష్యంగా.. టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగుల గొంతులను, హక్కులను రేవంత్ రెడ్డి సర్కార్ అణగదొక్కుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని, అప్రజాస్వామ్యపాలన అని దుయ్యబట్టారు. ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దుస్థితిని ప్రదర్శించింది. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సమస్యలు పరిష్కరించే దాక, డిమాండ్లు సాధించే వరకు వదిలిపెట్టేది లేదని చెప్పారు. నిరుద్యోగుల తరుపున గొంతెత్తుతామని విద్యార్థులు స్పష్టం చేశారు. నిర్విరామ పోరాటం చేస్తామన్నారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఉసురు...

హైదరాబాద్: తమ సమస్యల పరిష్కారం కోసం టీజీపీఎస్సీ వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం అమానుషమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (నిరంజన్ రెడ్డి) అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని. ప్రగతి భవన్ కంచెలు బద్దలుకొట్టామని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు హైదరాబాద్ నగరమంతా కంచెలు పాతదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు శాంతియుతంగా నిరసన తెలుపుతాం అని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతా భావానికి లోనవుతున్నదని చెప్పారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి వాడుకున్నారని. అధికారం చేతికి చిక్కాక ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అణగదొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా ఒక్క పోస్టూ పెంచండి. గతంలో ఇదే నోటిఫికేషన్‌ను కుట్రపూరితంగా అడ్డుకున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగ ఉసురు తగుల ఉంది. నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం




వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నిరుద్యోగులందరినీ విడుదల చేయాలన్నారు.

## మోడీ 3.0 లో కొత్తదనం లేదా ?



న్యూఢిల్లీ,కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ఈసారి ఎలా పాలిస్తారు ఏమి చేయబోతున్నారు అన్న దాని మీద అంతా చూస్తున్నారు. అయితే కొత్త లోక్ సభలో మోడీ స్పీచ్ విన్న తరువాత కొత్తదనం ఏమీ లేదని తేలిపోయింది అని అంటున్నారు. కొత్త ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటో కూడా ఎవరికీ తెలియడం లేదని పెదవి విరుస్తున్నారు. మోడీ గత రెండు సార్లూ పూర్తి స్థాయి మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపారు. ఆయన అత్యంత శక్తిమంతుడిగా నిలిచారు. కానీ ఈసారి చూస్తే అలాంటి వాతావరణం ఎక్కడా కనిపించలేదు. 18వ లోక్ సభలో చూస్తే విపక్ష శిబిరంలో పూర్తి ఆత్మ విశ్వాసం తొణికిసలాడితే అధికార పక్షం మాత్రం ఆత్మ రక్షణలో పడినట్లుగా సన్నివేశాలు కనిపించాయి. మూడోసారి ప్రధాని అయ్యాక మోడీ లోక్ సభలో పూర్తిగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అది ఆయనకు కొత్త అనుభవం గానే ఉంది. మోడీ తన మొత్తం రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితి బహుశా ఎదుర్కొని ఉండరని అంటున్నారు. ఆయన పదమూడేళ్ళ పాటు గుజరాత్ సీఎం గా పనిచేసినా అక్కడ నామమాత్రం ప్రతిపక్షమే ఉంది. అంతే కాదు రెండు సార్లు కేంద్రంలో ప్రధానిగా ఉన్నా ప్రతిపక్షం పెద్దగా బలం లేకుండా ఉంది. అలాంటిది ఫస్ట్ టైం విపక్షం ఎంత బలంగా ఉందో ఆయన చూస్తున్నారు. దాని వల్ల అధికార పక్షం ఎలాంటి ఇబ్బందులను ఫేస్ చేయాల్సి ఉంటుందో కూడా చూస్తున్నారు అని అంటున్నారు. పదేళ్ళుగా పార్లమెంట్ లో ఏకపక్షంగానే అంతా సాగింది. బిజినెస్ అంతా వన్ సైడెడ్ గా జరిగిపోయింది. ఒక రకంగా చెప్పాలీ అంటే బుల్డోజ్ చేస్తూ మోడీ ప్రభుత్వం ముందుకు సాగిపోయింది అన్న చర్చ సాగింది. ఆనాడు విపక్షం ఏమి అడిగినా పెద్దగా పట్టింపు లేదు. కానీ ఇపుడు బలంగా విపక్షం ఉంది. వారు ఏమి అడిగినా కూడా అధికార పక్షం నుంచి కచ్చితంగా బదులు ఇవ్వాల్సి ఉంటుంది. అంతకు ముందు అయితే ప్రధాని తన ప్రసంగం చేసి వెళ్ళిపోయేవారు ఇపుడు అలా కుదరదు అని సభలోనే ఉండి విపక్షాలు సంధించే ప్రశ్నలకు జవాబులు చెప్పి తీరాలని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ పూర్తి మెచ్యూరిటీతో చేస్తున్న ప్రసంగాలు అధికార బీజేపీని ఇబ్బందిలోకి నెడుతున్నాయి. మోడీ టీం రాహుల్ గాంధీ దెబ్బకు బెంబేలెత్తిపోతోంది అని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ హిందుత్వను కించపరుస్తున్నారు అని ఎంతలా ట్విస్ట్ ఇచ్చినా పార్లమెంట్ లో రాహుల్ ప్రసంగం తాలూకా వీడియోలు చూస్తే మాత్రం హిందుత్వ మీద రాహుల్ అలా ఏమీ అనలేదు అని తెలుస్తోంది. ఇక రాహుల్ స్పీచ్ కి రిప్లై ఇచ్చేందుకు మోడీ చేసిన ప్రసంగంలో సైతం అవే పాత కథలు వినిపించారు అని అంటున్నారు. పాత డైలాగులు వల్లించారు అని విశ్లేషణలు వస్తున్నాయి. అలాగే యూత్ కి కనెక్ట్ అయ్యే విధంగా రాహుల్ ప్రసంగం ఉంటే మోడీ ప్రసంగం పూర్తి రోటీన్ గా ఉండి యూత్ కి ఏ మాత్రం కనెక్ట్ అయ్యేలా లేదు అని విమర్శలు వస్తున్నాయి. ఈ దేశంలో కాంగ్రెసేతర ప్రధాని మూడవసారి పగ్గాలు పట్టడం ఒక రికార్డు. పదేళ్ళు పూర్తి కాలం అధికారంలో ఉన్న మోడీకి దేశం మీద పూర్తి అవగాహన ఉంది. తమ ప్రభుత్వం గత రెండు పర్యాయాలు ఏమి చేసింది ఏమి చేయలేకపోయింది ఇంకా ఏమి చేయాలన్నది సమగ్రమైన అజెండాను దేశం ముందు ఆవిష్కరించడంలో మోడీ వైఫల్యం చెందారు అని అంటున్నారు. రానున్న అయిదేళ్ళ పాటు తమ ప్రభుత్వం ఈ దేశానికి ఏమి చేస్తుంది అన్నది మోడీ వివరించి ఉంటే బాగుండేది. అలా కాకుండా ఆయన చేసిన రాజకీయ ప్రసంగం చూసిన వారు మాత్రం రోటీన్ అంటున్నారు. ఇంతకంటే ఎన్డీయే ప్రభుత్వం నుంచి కొత్తగా ఆశించలేమా అన్న చర్చ వస్తోంది. ఈ దేశం ముందు అనేక సవాళ్ళు ఉన్నాయి. అలాగే నిరుద్యోగం పెద్ద భూతంగా ఉంది. ధరల పెరుగుదల ద్రవ్యోల్బనం వంటివి ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధి అని చెబుతున్నా దాని ప్రయోజనాలు దేశంలో నూటికి ఎనభై శాతం ప్రజలకు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో 2024 నుంచి 2029 మధ్యకాలంలో తాము చేసేది ఏమిటి అన్నది మోడీ చెప్పాల్సి ఉంది. అయితే పార్లమెంట్ లో విలువైన సమయం అంతా విపక్షం మీద విమర్శలు చేయడానికే ఉపయోగించారు అని విమర్శలు ఉన్నాయి.

## ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు..



అచ్చంపేట: మహిమాన్వితమైన, పురాతనమైన, శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి గాంచిన ఉమామహేశ్వర క్షేత్రాన్ని దేశంలోనే చెప్పుకోదగ్గ విధంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం నల్లమల్ల పర్యాటక అభివృద్ధి అధ్యయన పర్యటనలో భాగంగా మహబూబ్‌నగర్ ఇంచార్జి మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకున్న అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ%ొ% ఉమామహేశ్వర క్షేత్రం అత్యంత పురాతనమైన, ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రమన్నారు. 50లక్షల రూపాయలతో ఆలయం ముందు భాగాన్ని విస్తరించడంతో పాటు భక్తుల సౌకర్యార్థమై ముఖ్యమైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామన్నారు. అంతకు ముందు మంత్రి దామోదర రాజనర్సింహ్మా, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఇతర ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రంగనాథ్‌లు పూలమొక్కలు ఇచ్చి స్వాగతం పలుకగా, ఆలయ అధికారులు, అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా సాంప్రదాయ దుస్తులతో ఉమమహేశ్వర సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగాపూర్ గ్రామంలోని నిరంజన్ షావలీ దర్గాలో చద్దరు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలీఖేరి,

## సంపాదకీయం

**శనివారం 06-07-2024**

# మారిన బాణి.. విపక్ష వాణి

నూతన ప్రభుత్వం కొలువు తీరాక గత వారం రోజుల పాటు జరిగిన తొలి పార్లమెంట్ సమావేశాల్లో ఇరు సభలు దద్దరిల్లిపోయాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సాగిన చర్చల్లో ప్రభుత్వ, విపక్షాల నేతల ప్రసంగాలు కొత్త వేడిని పుట్టించాయి. గత పదేండ్లుగా ఏకపక్షంగా సాగిన సభా కార్యక్రమాలకు ఎంతో భిన్నంగా ఇవి ప్రజాస్వామ్య స్ఫూర్తితో కొనసాగాయి. సభలో పెరిగిన విపక్షాల బలం వారి గొంతుల్లోనూ ప్రతిధ్వనించింది. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చి ప్రజలు దేశానికి ఎంతో మేలు చేశారని ఈ సమావేశాల తీరు తెలుపుతున్నది. జూలై 1న లోక్‌సభలో తొలుత ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీ, ఆ తర్వాతి రోజున ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఇరువురి మాటలు వాగ్బాణాల యుద్ధాన్ని తలపించాయి. రాహుల్‌గాంధీలో తన వెనుక రెండు వందలకు పైగా సభ్యులున్నారన్న ధీమా కనబడింది. ఇండియా కూటమి సభ్యులు కూడా ఒకరిని మించి ఒకరన్నట్టు ప్రభుత్వాన్ని వివిధ అంశాలపై నిలదీశారు. పాలక పక్షమైన ఎన్డీయే వీరి గొంతుల ముందు చిన్నబోయిందనే చెప్పాలి. ఈ విమర్శలను తట్టుకోలేక ప్రధాని మోదీ స్వీయ రక్షణలో పడ్డారనవచ్చు. విపక్షాలు స్పష్టంగా ప్రస్తుత సమస్యలను ఎత్తిచూపితే ప్రధాని గత చరిత్ర తవ్వుతూ కాంగ్రెస్‌పై విరుచుకుపడే ప్రయత్నం చేశారు. సభలో బీజేపీ హిందుత్వంపై రాహుల్ చేసిన మాటల దాడి ఎంతో సాహసోపేతమైనది. మతం పేరుతో వైషమ్యాలను, హింసను రేకెత్తిస్తున్న బీజేపీ దేశంలో హిందువులకు ప్రతినిధి కానేకాదని దృఢంగా అన్నారు. దేవుళ్ల ఫొటోలు చూపుతూ వీరందరూ శాంతిని బోధించారని, మీరేమో అశాంతిని సృష్టిస్తున్నారని, ఈ లెక్కన మీరు హిందువులే కారని ఘాటుగా విమర్శించారు. మీ పక్షాన లేని హిందువుల ఓట్ల వల్లనే కాంగ్రెస్ 99 సీట్లు, ఇండియా కూటమి 234 స్థానాల్లో గెలిచిందని, ఈ ఫలితాలే దేశంలో హిందువులంతా బీజేపీ వైపు లేరని రుజువు చేస్తుందన్నారు. హిందువులందరూ గంపగుత్తగా బీజేపీ పక్షం కాదనే వాస్తవాన్ని స్థిరపరచేందుకు రాహుల్‌గాంధీ ప్రయత్నించారు. దేశంలో అన్ని సమస్యల కన్నా ఇదే పెద్ద సమస్య. మతం పేరు మీద ఓట్లు కొల్లగొట్టాలనుకొనే బీజేపీ తంత్రం ఇక సాగకూడదనే సంకల్పం ఆయన మాటల్లో కనబడింది. 'తమను తాము హిందువులనుకొనేవారు 24 గంటలు దేశంలో హింసను, విద్వేషాన్ని, అసత్యాన్ని పెంచుతున్నారని' అన్నారు. వెంటనే లేచిన ప్రధాని 'ఇదీ ఎంతో తీవ్రమైన విషయం. మొత్తం హిందూ జాతిని హింసావాదులుగా చిత్రిస్తున్నారు' అని అన్నారు. 'కాదు, కాదు.. నా మాటలు కేవలం బీజేపీకి, ఆరెస్సెస్‌కు మాత్రమే వర్తిస్తాయి' అని రాహుల్ అదేస్థాయిలో సమాధానమిచ్చారు. బీజేపీ ఒక రాజకీయ పార్టీ తప్ప దేశంలోని హిందువులందరూ తమకు ప్రతినిధిగా దానిని భావించడం లేదనే సత్యం లోకానికి తెలియజెప్పే ప్రయత్నం ఆయన చేశారు. మతతత్వాన్ని పట్టుకొని బీజేపీ దేశ పాలనలో ముందుకు సాగకుండా కట్టడి చేసే విధంగా ఆయన ప్రసంగం సాగింది. హిందువులంతా తమ వెంట ఉన్నారనే బీజేపీ భావనను దెబ్బ తీసేందుకు ఆయన అన్నివిధాలా సాహసించారు. నిండు సభలో ప్రధానిగా మోదీ ఇంత ఘాటైన విమర్శను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి. ఆయన ముఖంలో గంభీరతతోపాటు విచారం కూడా కనబడింది. విపక్ష నేతలుగా టీఎంసీ సభ్యులు మహువా మొయిత్రా, కళ్యాణ్ బెనర్జీ ప్రసంగాలు మోదీని నిలదీసేలా ఉన్నాయి. రాచరిక చిహ్నమైన సింగోల్‌ను కొత్త పార్లమెంట్‌లో ప్రతిష్టించినందుకు బదులుగా బీజేపీ 63 సీట్లు కోల్పోయిందని మొయిత్రా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంలో దేశ ప్రజలు స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. అది పూర్తిగా అసత్యం. వారి ప్రసంగంలో మణిపూర్ ప్రస్తావన లేదు. తన ప్రసంగ ఆరంభ సమయంలో సభలోంచి వెళ్లిపోతున్న మోదీని 'అలా వెళ్లకండి మోదీజీ, నా మాటలు వినండి!' అంటూ ఆమె కోరారు. కళ్యాణ్ ముఖర్జీ ప్రసంగంలో మోదీ ప్రభుత్వానికి ఉన్న సంఖ్యాబలాన్ని ఎద్దేవా చేశారు. రెండు పార్టీలు పక్కకు జరిగితే కూలిపోయే సర్కారును సుస్థిర ప్రభుత్వం అనడంపై అభ్యంతరం తెలిపారు. మోదీ గ్యారంటీలకు వారంటీ లేదన్నారు. అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో బీజేపీ ఓటమి రాముడి నిర్ణయమన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్రను తవ్వెత్తారు. అంబేద్కర్‌ను నెహ్రూ ఇబ్బంది పెట్టారని, ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారని, వరుసగా పదేండ్లు పాలనకు దూరమున్నందున నిరాశతో మాట్లాడుతున్నారన్నారు. తనకు 99 మార్కులు వచ్చాయని కొడుకు తల్లికి ప్రోగ్రెస్ రిపోర్ట్ చూయిస్తే ఇవి వందకు కాదు, 543లో అని తల్లి సర్దిచెప్పిందని, సైకిల్‌పై నుంచి పిల్లవాడు పడితే, ఆయన నిరుత్సాహపడకుండా చీమ అడ్డం రావడం వల్ల పడ్డావు, తప్పు నీదేంలేదు అని ఓదార్చినట్లు అంటే పిట్ట కథలు చెప్పారు. రాహుల్ మాటలన్నీ పిల్లచేష్టలుగా ఉన్నాయంటూ కొట్టిపారేశారు. సభా మర్యాదను భంగపరిచేలా, హిందువులను కించపరిచేలా మాట్లాడిన రాహుల్ మాటలను తేలిగ్గా తీసుకోవద్దని, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పీకర్‌ను కోరారు. లోక్‌సభా కార్యక్రమాలను ఎందరో టీవీల్లో లైవ్‌లో చూసి ఉంటారు. మళ్లీ పార్లమెంట్ సమావేశాలకు కళ వచ్చిందనిపించింది. ప్రధానిగా మోదీ విపక్షాల జోరును ఎదుర్కోవడం ఇదే మొదటిసారి. సభ సమఉజ్జీగా సాగుతూ ఎన్నో ప్రజా సమస్యలను, ప్రభుత్వ తప్పిదాలను సూటిగా ప్రశ్నించే అవకాశం విపక్షాలకు లభించింది. ఇదీ ప్రజా విజయం.

# అగ్నిపథ్...ఈ స్కీమ్ గురించి కేంద్రంపై ప్రతిపక్షం విమర్శలేంటి...



న్యూఢిల్లీ,అజయ్ కుమార్ అగ్నివీర్‌గా భారత సైన్యంలో చేరారు. జమ్ముకశ్మీర్‌లోని రజౌరీ ప్రాంతంలో మందుపాతర పేలిన ఘటనలో ఆయన 2024 జనవరిలో చనిపోయారు. ఇండియన్ ఆర్మీ వెబ్‌సైట్ ప్రకారం అగ్నిపథ్ పథకం కింద నాలుగేళ్ళ పాటు సైన్యంలో పని చేయడానికి యువతను చేర్చుకుంటారు. వీరిని అగ్నివీర్ అని పిలుస్తారు. నాలుగేళ్ళ తరువాత వీరిలో 25 శాతం మందిని మాత్రమే ఇండియన్ ఆర్మీలో కొనసాగిస్తారు. అగ్నివీర్‌లుగా నియమితులయ్యే యువతకు మొదట్లో ఏడాదికి సుమారు 4.76 లక్షల జీతం ఇస్తారు. సర్వీసు కాలం పూర్తయ్యేలోగా ఆ మొత్తం సుమారు 6.92 లక్షలకు చేరుతుంది. రిటైర్‌మెంట్ నాడు 11.71 లక్షలు చెల్లిస్తారు. సర్వీసులో మరణిస్తే రూ. 48 లక్షల బీమా, రూ. 44 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తారు. మిగిలిన సర్వీసు కాలానికి జీతమూ చెల్లిస్తారు.

**అగ్నిపథ్‌పై ప్రతిపక్షం ఆగ్రహం**

అగ్నిపథ్ పథకాన్ని ప్రతిపక్షం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని పార్లమెంట్ సమావేశాల తొలి సెషన్‌లో ప్రతిపక్షం డిమాండ్ చేసింది. అయితే భారత సైన్యం సామర్థ్యాన్ని మరింతగా పెంచుతున్నామని ప్రభుత్వం చెప్పింది. మరోపక్క నిపుణులు కూడా అగ్నిపథ్ పథకాన్ని వ్యతిరేకిస్తున్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం (01.07.2024)నాడు 18వ పార్లమెంటు తొలి సమావేశాలలో అగ్నివీర్‌ల గురించి మాట్లాడారు. ఆయన ప్రసంగంతో...లూథియానా జిల్లా రామ్‌ఘర్ గ్రామానికి చెందిన అగ్నివీర్ అజయ్ కుమార్‌ను కుటుంబానికి తమ కుటుంబీకుడిని మరోసారి గుర్తు చేసింది. అజయ్‌కుమార్ తండ్రి చరణ్‌జిత్ సింగ్‌కు జనవరి 18న తన కుమారుడు మరణించినట్టు అందిన వార్త ఇప్పటికీ గుర్తుంది. ఆ వార్తతో ఒక్కసారిగా మిన్ను విరిగి మీదపడినట్టయింది. "ఆరోజు సాయంత్రం మందుపాతర పేలి ముగ్గురు గాయపడ్డారని, ఆ ముగ్గురిలో మీ అబ్బాయి కూడా ఉన్నాడంటూ నాకు ఫోన్ కాల్ వచ్చింది." అని చరణ్‌జిత్ సింగ్ చెప్పారు. చరణ్‌జిత్‌సింగ్‌కు ఆరుగురు కుమార్తెలు.

**ఇప్పటిదాకా అందిన సాయమెంత?**

మందుపాతర పేలుడులో అజయ్ చనిపోయిన తరువాత, తమ కుటుంబానికి పంజాబ్ రాష్ట్రప్రభుత్వం రూ. కోటి అందించిందని చరణ్‌జిత్ చెప్పారు. దీంతోపాటు తమకు ఆర్మీ నుంచి 48 లక్షల రూపాయలు అందాయని తెలిపారు. కానీ అజయ్ కుటుంబీకులు కేంద్రప్రభుత్వం మీద కోపంగానే ఉన్నారు. "మీ అబ్బాయి సరిహద్దు రక్షణలో చనిపోయారంటూ ఓదార్పు గానీ, సంతాపసూచకంగా ఓ లేఖగానీ కేంద్రప్రభుత్వం ఇవ్వలేదు." అని ఆ కుటుంబం చెప్పింది. "మా కుటుంబానికి పెన్షన్‌గానీ, అమర జవాన్లకు ఇవ్వాల్సిన సౌకర్యాలు కానీ అందడం లేదు. కనీసం కేంద్ర ప్రభుత్వం మా అబ్బాయి మృతిపై ఇంత ఓదార్పు కూడా ఇవ్వలేకపోయింది." అని చరణ్‌జిత్ సింగ్ అన్నారు.

**పార్లమెంట్‌లో రగడ**

"కొన్ని రోజుల కిందట పంజాబ్‌లోని ఓ కుగ్రామంలో అగ్నివీర్ కుటుంబాన్ని కలిశాను. మందుపాతర పేలడంతో ఆ అగ్నివీర్ అమరుడయ్యాడు. నేను ఆయనను అమరవీరుడు అంటున్నాను. కానీ భారత ప్రభుత్వం మాత్రం ఆయనను అమరవీరుడు అనడం లేదు." అని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొన్నటి సోమవారం నాటి పార్లమెంట్ సమావేశాల ప్రసంగంలో చెప్పారు. "నరేంద్ర మోదీ ఆ సైనికుడిని అమరవీరుడు అనరు. అగ్నివీర్ అంటారు. ఆ అగ్నివీర్ కుటుంబానికి పెన్షన్ రాదు. ఎటువంటి పరిహారం అందదు. కనీసం అమరవీరుడి హోదా కూడా దక్కదు." అని రాహుల్ అన్నారు. "సైనికులు పెన్షన్ పొందుతారు. భారతప్రభుత్వం వారికి మద్దతుగా నిలుస్తుంది. కానీ అగ్నివీర్‌లను సైనికులుగా పరిగణించరు. వారిని వాడుకుని వదిలేస్తున్నారు'' అని ఆయన విమర్శించారు. "ఆరు నెలలు శిక్షణ ఇచ్చిన అగ్నివీర్‌ను ఐదేళ్ళ ట్రైనింగ్ పొందిన చైనా జవాన్ ముందు నిలబెడుతున్నారు." అని రాహుల్ అన్నారు. రాహుల్ ప్రసంగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ అబద్ధపు ప్రకటనలతో రాహుల్ గాంధీ సభను తప్పుదోవపట్టిస్తున్నారని చెప్పారు. సరిహద్దు రక్షణలోగానీ, యుద్ధంలో గానీ అగ్నివీర్ జవాన్ అమరుడైతే అతని కుటుంబానికి సాయం కింద రూ. కోటి అందిస్తామని చెప్పారు. రాహుల్ ప్రకటన తప్పుదోపట్టించేదిలా ఉందని మంగళవారం (02.07.204)నాడు పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ కూడా వ్యాఖ్యానించారు.

**అజయ్ కుటుంబాన్ని కలిసిన రాహుల్**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 29న అజయ్ కుమార్ కుటుంబసభ్యులను రాహుల్ గాంధీ కలుసుకున్నారు. ఆయన ఆ కుటుంబంతో చాలా సేపు గడిపారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. రాహుల్ గాంధీ తమ కుటుంబాన్ని ఓదార్చారని, తాము అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని చెప్పారని చరణ్‌జిత్ సింగ్ తెలిపారు. తమ కుటుంబాన్ని చూసుకోవాల్సిందిగా స్థానిక ఎంపీ అమర్ సింగ్‌కు రాహుల్ గాంధీ చెప్పారని ఆయన తెలిపారు. పార్లమెంటులో రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనతో తాను ఏకీభవించడం లేదని చరణ్‌జిత్ సింగ్ అన్నారు. ఇతర సైనిక కుటుంబాలకు అందుతున్నట్టు తమకు పెన్షన్ అందడం లేదని తెలిపారు. అజయ్‌కుమార్ సోదరి బక్షోదేవి మాట్లాడుతూ సైన్యంలో శాశ్వత నియామకాల కోసం అజయ్ ఎదురుచూశాడని, కానీ కోవిడ్ కారణంగా అది సాధ్యపడలేదని, దీంతో అగ్నివీర్ పథకంలో చేరాడని వివరించారు. అగ్నివీర్‌గా ఎంపికైన తరువాత 6-7 నెలల శిక్షణ పొంది ఆగస్టులో ఇంటికి వచ్చాడని, దీని తరువాత సెప్టెంబర్‌లో అతనిని కశ్మీర్‌లో నియమించారని చెప్పారు.

**పరిహారం ఎంత?**

అగ్నివీర్‌లు మరణిస్తే అందించే పరిహారాన్ని అగ్నిపథ్ పథకంలో పేర్కొన్నారు. భారత సైన్యం అధికారిక వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి.

దీనిప్రకారం అగ్నివీర్‌లకు సర్వీసులో ఉన్న నాలుగేళ్ళ కాలానికి రూ. 48 లక్షల జీవితబీమా వర్తిస్తుంది. అయితే చనిపోయే పరిస్థితులను బట్టి దీనిని X,Y,Z గా వర్గీకరించారు. ఇందులో కర్తవ్య నిర్వహణలో ఉండగా ప్రమాదం జరిగి మరణించడాన్ని Y కేటగిరీలో చేర్చారు. దీనికింద మృతి చెందిన అగ్నివీర్ కుటుంబానికి రూ. 48 లక్షల బీమా, రూ. 44 లక్షల పరిహారం, మిగిలిన ఉద్యోగ కాలానికి జీతం, ఇతర ఆర్థిక సాయం అందుతుంది.

# రాహుల్ ప్రసంగానికి ప్రధాని నరేంద్ర మోదీ సరైన కౌంటర్ ఇచ్చారా?



న్యూఢిల్లీ,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జులై 2న లోక్‌సభలో ప్రసంగించారు. రెండు గంటల ప్రధాని ప్రసంగం సాగినంత సేపు ప్రతిపక్ష ఎంపీలు మణిపూర్, నీట్ వంటి అంశాలపై నినాదాలు చేస్తూనే ఉన్నారు. 'మణిపూర్‌కు న్యాయం చేయండి', 'మాకు న్యాయం కావాలి,' అంటూ ప్రధాని ప్రసంగానికి అడ్డు తగిలారు. తన ప్రసంగంలో ప్రధాని మోదీ విపక్ష నేత రాహుల్‌గాంధీ పేరును ప్రస్తావించకుండానే, ఆయనను లక్ష్యంగా చేసుకుని, "రేపు ఏం జరిగినా దేశ ప్రజలు శతాబ్దాల పాటు మిమ్మల్ని క్షమించరు." అని వ్యాఖ్యానించారు. 131 సంవత్సరాల కిందట షికాగోలో స్వామి వివేకానంద ప్రసంగాన్ని ప్రస్తావించిన ప్రధాని మోదీ... హిందువులు సహనశీలురు, కలిసిమెలిసి జీవించే స్వభావం కలవాళ్లని, నేడు హిందువులను తప్పుబట్టే కుట్ర జరుగుతోందని అన్నారు.

**రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ సమాధానం**

'వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి మాటలు మాట్లాడితే దేశం క్షమించదు' అని వివిధ మతాలను ప్రస్తావిస్తూ సోమవారం రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. అగ్నివీర్ పథకంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ.. దేశ సైన్యాన్ని ఆధునికీకరించే పని జరుగుతోందని, అగ్నివీర్ పథకంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని అన్నారు. అవినీతిని సహించక పోవడం వల్లే ప్రజలు తమ ప్రభుత్వాన్ని ప్రజలు మూడోసారి ఎన్నుకున్నారని ప్రధాని అన్నారు. 'నేషన్ ఫస్ట్' అన్నది తమ మొదటి లక్ష్యమని, బుజ్జగింపు రాజకీయాలు తమ విధానం కాదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ, ఈ చర్యతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతమైందని, దీని వల్ల జమ్మూ కశ్మీర్ ప్రజలు ఓటు వేయడానికి పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారని తెలిపారు. మూడోసారి మూడు రెట్లు ఎక్కువ పని చేస్తామని, దేశ ప్రజలకు మూడు రెట్లు ఫలితాలను అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఇది మూడో అతిపెద్ద ఓటమి అని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. "ఒక చిన్న పిల్లాడిని ఊరడించే పని జరుగుతోంది. పిల్లల బుర్రలు ఏమీ అర్థం చేసుకోలేవు." అని ప్రధాని మోదీ పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. 'పిల్లవాళ్ల బుర్ర' అనే పదాన్ని ప్రధాని మోదీ పదే పదే ఎందుకు ఉపయోగించారు? ఈ ప్రశ్నపై సీనియర్ రాజకీయ విశ్లేషకులు సంజీవ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, 'తన పార్టీ మనుషులు 'పప్పు' అని పిలిచే వ్యక్తి ఇప్పుడు పెద్దవాడయ్యాడని మోదీ అర్థం చేసుకోవాలి' అని అన్నారు. 2018లో రాహుల్ గాంధీ లోక్‌సభలో తన సీటులోంచి హఠాత్తుగా లేచి వెళ్లి నరేంద్ర మోదీని కౌగిలించుకున్నారు. అప్పుడు తన సీటులో కూర్చొని ఉన్న మోదీ, రాహుల్ చేసిన ఈ పనికి ఆశ్చర్యపోయారు. "రాహుల్ గాంధీని ఇప్పుడు ఎవరూ పప్పుగానో, చిన్నపిల్లవాడిగానో భావించరు. ఆయన భారత రాజకీయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష నేత కూడా. రాహుల్ గాంధీని ఎంత హేళన చేస్తే, బీజేపీ అంతగా తనకు తానే హాని చేసుకుంటుంది" అని సంజీవ్ విశ్లేషించారు.

**ప్రధాని తన ప్రసంగంలో ఏమన్నారంటే...**

"కాంగ్రెస్ దేశంలో ఆర్థిక అరాచకాన్ని వ్యాపింపజేయడానికి ప్రయత్నిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దేశంపై ఆర్థిక భారం పెంచడానికి ప్రయత్నిస్తున్నాయి" అన్నారు. "సీఏఏకు సంబంధించి అరాచకం సృష్టించారు. వాళ్లు తమ రాజకీయ లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు పని చేస్తున్నారని కళ్ల ముందు కనిపిస్తున్న పరిస్థితులు చెబుతున్నాయి. దేశ ప్రజలు అల్లర్లను రెచ్చగొట్టే దురుద్దేశపూర్వక ప్రయత్నాలను చూశారు." అని అన్నారుపార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రసంగంపై ప్రధాని స్పందిస్తూ, "సభలో జరిగిన చిన్నపిల్లల చేష్టలను దేశమంతా చూసింది. సానుభూతి పొందేందుకు ఈ డ్రామా ఆడారు. వీళ్లు వేల కోట్లు ఎగ్గొట్టిన కేసులో బెయిల్‌పై బయట ఉన్న సంగతి దేశమంతటికీ తెలిసిందే" అన్నారు. "అగ్నివీర్ గురించి అబద్ధాలు చెబుతున్నారు. కనీస మద్దతు ధర విషయంలోనూ అదే జరుగుతోంది." అని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ దళిత వ్యతిరేకి కాబట్టే అప్పట్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ మంత్రివర్గానికి రాజీనామా చేశారన్న ప్రధాని.. దళితులకు, వెనుకబడిన వర్గాలకు నెహ్రూ అన్యాయం చేశారని ఆరోపించారు.

**కాంగ్రెస్‌పై తీవ్రమైన దాడి**

ఒక రోజు ముందు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని లక్ష్యంగా చేసుకున్న ప్రధాని మోదీ, "నిన్న జరిగిన దాన్ని సీరియస్‌గా తీసుకోకపోతే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేము. ఈ చర్యలను చిన్నపిల్లల చేష్టలుగా విస్మరించకూడదు. దీని వెనుక ఉన్న ఉద్దేశాలు దేశానికి తీవ్రమైన ముప్పును కలుగజేస్తాయి." అని హెచ్చరించారు. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఆయన, "దేశంలో ఆర్థిక అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ ఉద్దేశపూర్వక ప్రయత్నాలు చేస్తోంది. జూన్ 4న తాము అనుకున్న ఫలితాలు రాకపోతే దేశవ్యాప్తంగా గొడవలు తప్పవని వాళ్లు బహిరంగంగా ప్రకటించారు." అన్నారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. నిరంతరం అబద్ధాలు చెబుతున్నా, వాళ్లు ఘోర పరాజయాన్ని చవిచూశారంటే, నేను వాళ్ల బాధను అర్థం చేసుకోగలను." అన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, వాటిని చూసే ప్రజలు తమను గెలిపించారని అన్నారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు అయిన విషయాన్నిమోదీ తన ప్రసంగంలో గుర్తు చేస్తూ, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని లక్ష్యంగా చేసుకున్నారు.

**మోదీ Vs రాహుల్ గాంధీ**

సోమవారం రాహుల్ గాంధీ ప్రసంగంలో, మంగళవారం ప్రధాని మోదీ ప్రసంగంలో ఎవరు ఎవరిపై విజయం సాధించారు? ఈ ప్రశ్నపై సంజీవ్ శ్రీవాస్తవ మాట్లాడారు. రాహుల్ గాంధీ చాలా బాగా మాట్లాడారని, అందులో ఆశ్చర్యకరమైన అంశం పార్లమెంటులో ఆయన ఇంత సుదీర్ఘంగా, ఇంత గంభీరంగా ప్రసంగం చేయడమేనని అన్నారు.

# దస్త్రాల దగ్ధంపై ఆరా తీసిన డిప్యూటీ సీఎం

అమరావతి, కృష్ణానది కరకట్టపై దస్త్రాలను తగులబెట్టిన అంశంలో పూర్తిస్థాయి విచారణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. రాత్రి వేళ రహస్యంగా ప్రభుత్వ వాహనంలో వచ్చి కరకట్టపై బస్తాలను దించి తగులబెట్టడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. కాగితాలతోపాటు కంప్యూటర్ హార్డు డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండడాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. మరో వైపు పీసీబీ దస్త్రాల దహనంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. దహనం చేసిన దస్త్రాల వివరాలు తక్షణమే అందించాలని ఆదేశించారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారని పవన్ ఆరా తీసినట్టు సమాచారం. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకెళ్లాలని ఆదేశించారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఏపీ16 ఈఎఫ్ 2596 నంబరు గల ఇన్నోవా కారులో కొందరు వ్యక్తులు కరకట్ట పైకి వచ్చారు. ఈ వాహనంపై ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ఉంది. వీరు పెనమలూరు మండలం పెదపులిపాక సమీపంలోని శ్రీనగర్ కాలనీ వద్ద కారు నిలిపి, అందులో ఉన్న బస్తాల్లోని దస్త్రాలను కరకట్టపై తగలబెట్టడం మొదలుపెట్టారు. అటుగా వెళ్తున్న ఓ తెదేపా కార్యకర్త దీన్ని గమనించారు. దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ చిత్రాలు ఉండడంతో ఆయన వెంటనే పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తెదేపా నేతలకు సమాచారం అందించారు. పీసీబీ ఫైల్స్, రిపోర్టుల దగ్ధంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన ఫైల్స్, రిపోర్టులను కృష్ణా నది కరకట్టపై దగ్ధం చేయడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్ధం చేసిన ఫైల్స్, రిపోర్టులకు సంబంధించిన వివరాలను తక్షణమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ దగ్ధం వెనక ఎవరెవరు ఉన్నారనే అంశాలపై నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకు వెళ్లాలని సూచించారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయని ప్రశ్నించారు. భద్రపరచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏమిటో వెల్లడించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. బుధవారం రాత్రి యనమలకుదురు కట్ట మీద పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ శాఖకు చెందిన ఫైళ్లను సిబ్బంది దగ్ధం చేసిన విషయం తెలిసిందే. మైనింగ్ శాఖకు చెందిన అనేక పత్రాలు, హార్డ్ డిస్క్, క్యాసెట్‌లు దగ్ధమయ్యాయి. ఈ కేసు విచారణలో వేగం పెంచిన పోలీసులు ఇప్పటికే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఓఎస్‌డీ రామారావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఏయే డాక్యుమెంట్లు, హార్డ్ డిస్క్‌ల్లో ఏమున్నాయనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే దగ్ధం చేసిన÷ల్స్ అన్నీ పనికి రానివని రామారావు చెబుతున్నాడు. మరికొందరు ఉన్నతాధికారులను కూడా పోలీసులు పిలిచి ప్రశ్నిస్తున్నారు. విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసేందుకు యత్నించిన ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకర్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ కారు డ్రైవర్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు. మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా ధ్వంసం చేసేందుకు డ్రైవర్ నాగరాజు ప్రయత్నించారు. రామారావు అనే యువకుడితో కలిసి కారులో యనమలకుదురు కట్ట వద్దకు వచ్చిన నాగరాజు.. బస్తాల్లో తీసుకొచ్చిన రికార్డులను తగులబెట్టాడు. ఇది గమనించిన స్థానికులు అనుమానంతో వారిని నిలదీశారు. దీంతో భయపడిపోయిన నాగరాజు, రామారావు అక్కడి నుంచి కారులో పరారయ్యారు. ఈ ఘటనలో మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన పలు పత్రాలు, హార్డ్ డిస్క్‌లు, లెటర్ హెడ్స్, క్యాసెట్స్ దగ్ధమయ్యాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెనమలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పీసీబీ మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ ఆదేశాల మేరకే తాను పత్రాలు తగులబెట్టినట్లు నాగరాజు వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, ఈ÷ల్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎందుకు తగులబెట్టారు? అనే దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సింగిల్ అంటే కుదరదా ?

అమరావతి,సింహం సింగిల్ గా వస్తుంది అంటూ వైసీపీ నేతలు తరచూ చెబుతూ ఉంటారు. అయితే అది అన్ని వేళలా వర్కౌట్ కాదని 2024 ఎన్నికల్లో రుజువు అయిపోయింది. వైసీపీ పుట్టిన తరువాత ఎరగని ఘోరమైన పరాభవాన్ని ఎదుర్కొంది. ఇదిలా ఉంటే వైసీపీ ఉనికి ఇపుడు ప్రశ్నార్ధకంగా మారింది. వైసీపీ బేస్ రూట్ చెదిరిపోయింది అని అంటున్నారు. ఆ పార్టీని అట్టిపెట్టుకొని ఉండే బలమైన రెడ్లు రెడ్ సిగ్నల్ చూపిస్తున్నారు అలాగే ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ వైపు మెల్లగా మొగ్గు చూపిస్తున్నారు. వైసీపీ మోడీ అనుకూలతతో ఉండడం కూడా వికటించేలా ఉంది. ఈ మొత్తం పరిణామాలను చూస్తే వైసీపీ మూల ధనం లాంటి ఓటు బ్యాంక్ దెబ్బ తినిపోయింది అని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 40 శాతం ఓటింగ్ అనేది శాశ్వతం కాదని అంటున్నారు. అధికారంలో ఉంటూ ఎన్నికల్లో పోరాడింది కాబట్టి ఆ బిగ్ ఫిగర్ వచ్చిందని అంటున్నారు. దానికి తెలంగాణాలోని బీఆర్ఎస్ ని ఉదాహరణగా చూపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ ఎన్నికలకు వెళ్తే 37 శాతం ఓటు షేర్ దక్కింది. అదే ప్రతిపక్షంలో ఉంటూ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తే కేవలం 17 శాతమే ఓట్ షేర్ దక్కింది. అంటే ఓడిన పార్టీలో నేతలు ఉండరు, అభిమానులు కనిపించరు, ఇక జనాల ఆలోచనలు మారుతాయి. అధికారంలో ఉన్న పార్టీలు వీటిని అడ్వాంటేజ్ గా తీసుకుంటాయని అంటున్నారు. ఈ నేపధ్యంలో జగన్ పార్టీ ఇక మీదట తన వ్యూహాలను మార్చాలని అంటున్నారు. సింగిల్ అని చెప్పుకుంటూ ముందుకు పోతే మరిన్ని ఎన్నికల్లో కూడా బొక్క బోర్లా పడడం ఖాయమని అంటున్నారు. ఏపీలో ఎన్డీయే కూటమికి 56 శాతం ఓటు షేర్ ఉంది. వైసీపీకి 40 శాతం ఓటు షేర్ ఉంది అంటే మిగిలిన నాలుగు శాతం కాంగ్రెస్ ఇతర పార్టీలకు ఉంది. దాంతో అధికార కూటమిని ఢీ కొట్టాలన్నా తనకు లభించిన ఓటు షేర్ ని మునిగిపోకుండా కాపాడుకోవాలన్నా జగన్ పొత్తులకు వెళ్లడమే మంచింది అని అంటున్నారు. జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం ఉన్నా వ్యతిరేకత కూడా అంతే స్థాయిలో ఉంది. దాంతో యాంటీ మోడీ ప్రభావం అంతకంతకూ పెరిగి అది 2029 నాటికి దేశమంతా పరచుకుంటుందని ఒక విశ్లేషణ ఉంది. ఆ పార్టీతో అధికారంలో ఉన్న వారు పొత్తులు కుదుర్చుకున్న వారు అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన తరువాత మునిగినా తప్పు లేదు. కానీ విపక్షంలో ఉంటూ మోడీకి వ్యతిరేకంగా సరైన స్టాండ్ తీసుకోకుండా ఉంటే వైసీపీ కూడా మునగడం ఖాయమని అంటున్నారు. జాతీయ స్థాయిలో చూసినా ఏపీలో చూసినా వైసీపీ ఒక రాజకీయ విధానం లేకుండా పోతోంది అని అంటున్నారు. కేంద్రంలో ఏపీలో ఎన్డీయే ఉన్నపుడు దానికి ఎదురు నిలిచి పోరాడాలంటే ఎన్డీయే వ్యతిరేక శక్తులను కలుపుకుని పోవాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. వామపక్షాలను ముందుగా దగ్గరకు తీసుకుంటే ఆ తరువాత పరిణామాల క్రమంలో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ తోనూ మైత్రీ హస్తం అందించడం ద్వారా ఏపీలో వైసీపీ కుదురుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని అంటున్నారు.

# వైసీపీ నేతల సమావేశంలో పరస్పర విమర్శలు

విశాఖపట్నం,విశాఖలో జరిగిన వైసీపీ నేతల సమావేశం ఆరోపణలు, ప్రత్యారోపణల తో రసాభాసగా మారింది. ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి కారణం మీరంటే మీరంటూ... ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. 40 శాతం ఓట్లు పార్టీకి పడినా నేతల నిర్వాకం వల్ల ఓడిపోయామని కేడర్ ఆవేదన వ్యక్తం చేసింది. నేతల తీరు మారకపోతే పరిణామాలు తీవ్రంగా ఉ ంటాయని బహిరంగానే హెచ్చరికలు చేసింది. మరోవైపు వైసీపీ నేతలంతా గ్రూపులుగా విడిపోయి మరీ ఒకరిపై మరొకరు పరస్పర విమర్శలు చేసుకున్నారు. గుడివాడ అమర్ నాథ్ అనుచరులు, వ్యతిరేక వర్గాలుగా విశాఖ వైసీపీ చీలిపోయింది. విశాఖ జిల్లా పార్టీ పగ్గాలను గుడివాడ అమర్‌నాథ్‌కి అప్పగించాలని ఓ వర్గం డిమాండ్ చేసింది. ఎండాడ వైసీపీ కార్యాలయంలో ఎన్నికల్లో ఓటమి తర్వాత నేతలు తొలిసారిగా సమావేశ మయ్యారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులు డుమ్మా కొట్టారు.

# అండ దక్కాలి...

అమరావతి,ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థికలోటు భర్తీ గురించి ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. సీఎం చంద్రబాబు ఇప్పుడు ఈ సమస్యలను గట్టిగానే ప్రస్తావించాల్సి ఉంటుంది. ఢిల్లీ పర్యటనలో సమస్యలను గట్టిగానే చెప్పగలగాలి. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేతకు కూడా కేంద్రం ప్రకటించడం లేదు. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు. ఇకపోతే దేశంలో అనేక అవకతవకలు సాగుతున్నాయి. ప్రజలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఉపాధి కోసం విదేశాల బాట పట్టారు. నిత్యం నరక అనుభవిస్తున్నా సమస్యలపై మోదీ చిత్తశుద్ధి ప్రకటించడం లేదు. మోదీ సొంత ఎజెండాతో పోతున్నారే తప్ప దేశ ఎజెండాను భుజాన వేసుకోవడం లేదు. ఎన్నికల్లో గెలవడం ఎలా అన్న పద్దతి పోవాలి. ఎల్ఐసీ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపైనా చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించే అవకాశం విపక్షాలకు ఇవ్వాలి. పార్లమెంటు ప్రజల కోసం అన్న విషయం మరువరాదు. అధికారంలో ఉన్నామన్న ధీమాలో తమకు సంబంధించిన వ్యవహారంగా చూడరాదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ధరల పెరుగుదల అదుపులేనంతగా ఉంది. విద్యుత్, సాగునీటి రంగాలు దుర్భరంగా ఉన్నాయి. వ్యవసాయ రంగం కుదేలవుతోంది. రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. వీటిని అధిగమించేందుకు తీసుకునే నిర్ణయాలపై పార్లమెంటులో చర్చించాలి. అప్పుడే సమగ్రమైన చర్చ ద్వారా సమస్యకు పరిష్కారం దక్కగలదు. ఈ సమస్యలపై ఈ సమావేశాల్లో ఏ మేరకు చర్చ చేస్తారన్నది ప్రజలు కూడా గమనించాలి. పాలకుల తీరును గమనించి అప్రమత్తంగా ఉండకుంటే మనకే మోసం అని గుర్తించాలి. ఈ క్రమంలో చంద్రబాబు గతానికి భిన్నంగా విభజన సమస్యలపై గట్టిగా పట్టుబట్టాలి. ఎపి ఆర్థికంగా గట్టెక్కేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేంద్రం ముందుంచాలి. వాటిని సాకారం చేసుకునే విధంగా పోరాడాలి. మోడీ కూడా రాష్ట్రాలకు అండగా నిలవాలి. సమస్యలపై సత్వరంగా సానుకూలంగా స్పందించాలి. ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు నాయుడు తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతిలో చంద్రబాబు పర్యటన పూర్తయింది. రాజధానికి జరిగిన నష్టంపై సీఎం ఓ అంచనాకు వచ్చారు. వాటిపై శ్వేతపత్రాలు కూడా విడుదల చేశారు. ఇక త్వరలో ఏపీ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో అమరావతి, పోలవరంపై ఫోకస్ పెడుతూనే, మిగిలిన అంశాలకు సంబంధించి కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగానే ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబుతో పాటు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇతర మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. జూలై 4న ఉదయం ప్రధాని అపాయింట్మెంట్ దొరకడంతో ఆయనను కలిసిననంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు అందుబాటులో ఉన్న ఇతర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి నిధుల విషయంలో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాల్సిన అంశాలపై సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం, రాష్ట్ర విభజన హామీలు, పెండింగ్ సమస్యలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ఏయే ప్రాజెక్టులు, స్కీములు కేంద్రం నుంచి రాబట్టవచ్చో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని ప్రధానికి వివరించి.. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు వీలైనన్ని ఎక్కువ నిధులు సేకరించేలా ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇక పారిశ్రామిక రంగానికి రాయితీ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించేలా కేంద్ర పెద్దలను కోరనున్నారని తెలుస్తోంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి ఢిల్లీ పర్యటన కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిలో ఆసక్తి నెలకొంది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండటం, అందులోనూ టీడీపీ ఎంపీల బలం కేంద్రానికి అవసరం ఉండటంతో ఈసారి నిధులు, ప్రయోజనాలు రాష్ట్రానికి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని చాలా మంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల్లో ప్రజలే గెలిచారు

విజయవాడ,ఏపీలో ఎన్నికల ఫలితాలపై వంగవీటి రాధాకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు పదవుల కోసం జరగలేదని.. ప్రజల కోసం జరిగాయని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని పేర్కొన్నారు. తన తండ్రి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డులో ఆయన విగ్రహానికి వంగవీటి రాధా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి రాధా మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వాలు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలను పట్టించుకోకపోతే నాయకులకు ఎలా బుద్ధి చెబుతారో ఈ ఎన్నికల్లో చూశామని వ్యాఖ్యానించారు. అందరం కష్టపడి పనిచేసేది, చేసింది ప్రజల క్షేమం కోసమే అని తెలిపారు. ఈ ఎన్నికలు బేరసారాల కోసమో, పదవుల కోసమే జరిగినవి కావని తెలిపారు. ప్రజల కోసం జరిగిన ఎన్నికలు అని పేర్కొన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని స్పష్టం చేశారు. ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే తన తండ్రి రంగా ఆశయమని తెలిపారు. రంగా ఆశయ సాధనకు అందరం కలిసి పనిచేస్తామన్నారు.

# సభ్యుల మైక్‌ను కట్ చేసేది ఎవరు,ఈ కంట్రోల్ స్పీకర్, చైర్మన్‌ల దగ్గరే ఉంటుందా?

న్యూఢిల్లీ,18వ లోక్‌సభ తొలి సెషన్ రోజే అధికార, విపక్షాల మధ్య వాడివేడి చర్చ జరిగింది.అధికార పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అయితే ఈ ఆరోపణలను ఓం బిర్లా కొట్టివేశారు.

లోక్‌సభలో మాట్లాడేందుకు సభ్యులకు ఇచ్చే మైక్రోఫోన్ విషయంలో కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి.

ప్రతిపక్షాలు ఎందుకు ఆరోపణలు చేస్తున్నాయి?

జూన్ 28 శుక్రవారం నాడు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడుతున్న సమయంలో ఆయన మైక్ ఆగిపోయింది. మైక్ ఆన్ చేయాలని లోక్‌సభ స్పీకర్‌ను రాహుల్ గాంధీ కోరారు.నీట్ ఎగ్జామ్ అంశంపై లోక్‌సభలో చర్చ చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. 'విద్యార్థులకు అండగా మేమున్నాం' అనే సందేశాన్ని ఇస్తూ అధికార పార్టీ, విపక్షాలు నీట్ ఎగ్జామ్ వ్యవహారంపై చర్చ చేపట్టాలని రాహుల్ గాంధీ కోరారు.రాహుల్ గాంధీ డిమాండ్‌పై స్పందించిన ఓం బిర్లా, "సభ నియమాలకు అనుగుణంగా మేం వెళ్తాం. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించిన తర్వాతనే ఈ చర్చను చేపడతాం." అని చెప్పారు.ఆ తర్వాత రాహుల్ గాంధీ మైక్‌ను ఆపివేశారు.దీనికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసింది."పార్లమెంట్‌లో మైక్రోఫోన్‌ను అపేయడం అనేది యువత గొంతుకను నొక్కివేసే కుట్ర.'' అని కాంగ్రెస్ ఆరోపించింది."ఇంతకు ముందులాగానే మైక్రోఫోన్‌ను ఆపేసే బటన్ నా దగ్గర లేదు. దానికొక విధానం ఉంది. మైక్రోఫోన్ ఆపివేసే మెకానిజం ఇక్కడ లేదు." అని ఓం బిర్లా పీటీఐ వార్తాసంస్థ కు తెలిపారు.రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్కడ్ కూడా ఇదే విషయంపై సభలో తీవ్రంగా మండిపడ్డారు.'నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ధన్కడ్ అనే లోపే, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారి మధ్యలో ఆటంకం కలిగిస్తూ మరేదో చెప్పారు.ఈ సమయంలో ధన్కడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇక్కడ మైక్ ఆపమంటారా? నేను ఇక్కడ మాట్లాడుతున్నప్పుడు ఎవరి మైక్ ఆన్‌లో ఉండటానికి వీలు లేదు. మీకు ఈ విషయం తెలుసు. మీకు సుదీర్ఘ అనుభవం ఉంది." అని అన్నారు.ఈ ఆరోపణల నేపథ్యంలో, లోక్‌సభలో మైక్రోఫోన్‌ను ఎవరు నియంత్రిస్తారనే దానిపై అందరి దృష్టి మళ్లింది. సభ్యుల మైక్‌లను స్పీకర్ ఆపివేయగలరా? సభలో అనుసరించే విధానం ఏంటి? అనే విషయాలు చర్చనీయాంశంగా మారాయి.

హాల్ విధానం ఏంటి?

లోక్‌సభ, రాజ్యసభలో ప్రతి ఎంపీకి ఒక కుర్చీ ఉంటుంది. ఎంపీ డెస్క్‌కు మైక్ అనుసంధానించి ఉంటుంది.2014లో దీనికి సంబంధించి లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ఇన్‌ఫర్మేషన్ బుక్‌లెట్‌ను విడుదల చేసింది. దీనిలో ప్రతి ఎంపీకి మైక్, స్విచ్ బోర్డు ఇస్తారని తెలిపిందిఈ స్విచ్ బోర్డులో వేరువేరు రంగుల బటన్లు ఉంటాయి. ఎంపీ మాట్లాడాలనుకున్నప్పుడు, ఈ బోర్డులోని గ్రే బటన్‌ను నొక్కాల్సి ఉంటుంది. అప్పుడు, వారికి ముందున్న మైక్ ఆన్ అవుతుంది. రెడ్ బటన్ ప్రారంభమవుతుంది.పార్లమెంట్‌లో రెండు సభలలో కూడా ఒక చాంబర్



ఉంటుంది. ఈ చాంబర్‌లో సౌండ్ టెక్నిషియన్లు కూర్చుని ఉంటారు.సభలకు చెందిన ప్రొసీడింగ్స్‌ను వారు రిజిస్టర్ చేసి, రికార్డు చేస్తుంటారు. ఈ చాంబర్‌లో ఎలక్ట్రానిక్ బోర్డు ఉంటుంది. ఈ బోర్డుపై సభ్యులందరి సీటు నెంబర్లు రాసి ఉ ంటాయి. అక్కడి నుంచే మైక్రోఫోన్లను ఆన్ చేయడం లేదా ఆఫ్ చేయడం చేస్తుంటారు.లోక్‌సభలో ఈ విధానాన్ని లోక్‌సభ సెక్రటేరియట్, రాజ్యసభలో రాజ్యసభ సెక్రటేరియట్ నియంత్రిస్తుంటాయి.ఈ టెక్నిషియన్లందరూ కూడా నిపుణులు, అనుభవజ్ఞులై ఉంటారు.

సభలో సభ్యుల మైక్‌ను స్పీకర్ ఆపివేయొచ్చా?

సభ్యుల మైక్‌ను ఆపివేయాలని స్పీకర్ ఆదేశించగలరని లోక్‌సభ, రాజ్యసభ ప్రొసీడింగ్స్‌ను కవర్ చేసే సీనియర్ జర్నలిస్టులు చెప్పారు.కానీ, అది కూడా నిబంధనలకు అనుగుణంగా ఉంటుందన్నారు. మైక్‌ను నేరుగా నియంత్రించే అధికారం ఆయన/ఆమెకు ఉండదన్నారు.సభా కార్యక్రమాల్లో ఏదైనా ఆటంకం ఎదురైతే, రాజ్యసభ చైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ తన అధికారాన్ని వినియోగించుకుంటారని అన్నారు.ఆ సమయంలో టెక్నిషియన్లు సభలోని మైక్‌లను కట్ చేస్తారని చెప్పారు.పార్లమెంట్‌లో ప్రతి సభ్యునికి జీరో అవర్‌లో మూడు నిమిషాలు కేటాయిస్తారు. ఈ సమయం అయిపోగానే, మైక్ ఆటోమేటిక్‌గా ఆగిపోతుంది.

బిల్లు వంటి వాటిపై చర్చ జరిగేటప్పుడు, ప్రతి పార్టీకి సమయాన్ని కేటాయిస్తారు. ఈ టైమ్ షెడ్యూల్‌నే చైర్‌పర్సన్ అనుసరిస్తారు. ప్రతి సభ్యునికి మాట్లాడేందుకు నిర్దిష్ట సమయం దొరుకుతుంది.

మైక్ విషయంలో అంతకుముందు వచ్చిన ఆరోపణలేంటి?

తమ సభ్యులు మాట్లాడేటప్పుడు మైక్‌ను ఆపివేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపించడం ఇదే తొలిసారి కాదు.రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా గత ఏడాది జూలైలో ఈ ఆరోపణలు చేశారు.తాను మాట్లాడేటప్పుడు మైక్‌ను ఆపేసి అవమానించారని ఖర్గే అన్నారు."ఇది నా హక్కుల ఉల్లంఘన. నన్ను అవమానించారు. నా ఆత్మాభిమానాన్ని సవాలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభ జరిగితే అది ప్రజాస్వామ్యం కాదని నా అభిప్రాయం." అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.గత ఏడాది మార్చిలో విదేశాల్లో పర్యటించినప్పుడు కూడా రాహుల్ గాంధీ ఇవే ఆరోపణలు చేశారు.విపక్ష నేతల మైక్రోఫోన్లను లోక్‌సభలో నిలిపివేస్తుంటారని బ్రిటీష్ పార్లమెంట్ సభ్యులతో మాట్లాడిన సందర్భంగా రాహుల్ గాంధీ చెప్పారు.ఈ ఆరోపణలను బీజేపీ సైతం విదేశాల్లోనే ఖండించింది.

# చట్టమంటే భయం లేదు..శిక్ష పడుతుందన్న భీతి లేదు !



న్యూఢిల్లీ,మనదేశంలో చట్టాలంటే భయం లేదు. శిక్షలు పడతాయన్న భీతి కూడా లేదు. తప్పులు చేసినా.. తప్పించు కోవచ్చన్న ధీమా ఉండడమే ఇందుకు కారణం. సామాన్యుల నుంచి రాజకీయ నేతల వరకు అందరిదీ ఇదే భావన. కోర్టుల్లో కేసులు వేయడం..ఏళ్లతరబడి వాయిదాలు వేయడం చూస్తున్నారు. ఏ కేసులో కూడా గట్టిగా శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. గడ్డి కుంభకోణంలో శిక్షపడ్డ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా దర్జాగా ఇప్పుడు ఇంట్లోనే ఉన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉంటూ ఐదేళ్లు సిఎంగా అధికారం వెలగబెట్టారు. ఎపిని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థిక విధ్వంసం సృష్టించినా జంకూబొంకు లేకుండా రాజకీయ ఆలోచనల్లో జగన్ ఉన్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్, ఆయన పరివారం కూడా ఎదురుదాడి విమర్శలతో కాలం గడిపేస్తోంది. బ్యాంకులకు అప్పులు ఎగవేసి విదేశాలకు ఉడాయించిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ తదితరులంతా హాయిగా జివించేస్తున్నారు. చిన్నాచితక కేసుల్లో ఉ న్నవారు మాత్రమే జైలుకు వెళ్లడం, సచ్ఛీలతతో బయటకు రావడం జరుగుతోంది. ఇకపోతే ఇటీవల బీహార్‌లో వరుసగా వంతెనలు కూలుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు వంతెనలు కూలాయని తెలుస్తోంది. ఈ ఘటనల తరవాత కూడా కాంట్రాక్టర్ల లో ఎక్కడా భయం కానరావడం లేదు. కనీసం వారెవరో గుర్తించి అరెస్ట్ చేసినట్లుగా కూడా తెలియడం లేదు. వంతెనలు కూలిన ఘటనల్లో అదృష్టం కొద్దీ ఎవరు కూడా గాయపడడం లేదా చావడం జరగలేదు. ఇకపోతే ఇటీవల ప్రధాని మోదీ ప్రారంభించిన అటల్ వంతెనకు పగుళ్లు రావడం, ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో టర్మినల్ 1 విరిగిపడటం, అయోధ్యలో నీరు లీక్ కావడం, బిహార్‌లో నిర్మాణంలో ఉన్న వంతెనలు కుప్పకూలడం.. వంటి పరిణామాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. వీటికి తోడు తాజాగా మరో ఘటన బయటపడింది. దేశంలో రైళ్ల ప్రయాణ వేగాన్ని పెంచాలనే ఉద్దేశంతో తెచ్చిన వందే భారత్ ఎక్స్ ప్రెస్‌లలో నీటి లీకేజీలు అవుతున్నాయి. ఓ రైలు కోచ్‌లోని రూఫ్ నుంచి నీరు కారగా ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కొందరు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి మధ్య నడిస్తున్న వందే భారత్ రైలు నంబర్ 22416లోని ఒక కోచ్ పైకప్పు నుంచి నీరు కారింది. దీంతో సీట్లు తడిచిపోయి, ఫ్లోర్ అంతా నీరు నిండటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వందే భారత్ రైళ్ల తయారీలో నాణ్యత పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో ఘోర ఘటన జరిగింది. ఓదొంగ బాబా కారణంగా 121 మంది మృత్యువాత పడ్డారు. ఇప్పుడా బాబా ఎక్కడున్నారో కూడా తెలియదు. హత్రాస్ జిల్లాలో నిర్వహించిన ఒక మతపరమైన కార్యక్రమం 121 మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలిగొనడం దారుణం. సత్సంగ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంలో 'స్వయం ప్రకటిత దేవుడి' పాదధూళి సేకరించడానికి భక్తులు పోటీ పడటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటుచేసుకుని ఈ దారుణానికి కారణం అయ్యింది. ఇంతమంది చనిపోయినా బాబాను పట్టుకోలేక పోయారు.

ఈ ఘటన జరిగిన 24 గంటల తరువాత కూడా సంఘటన స్థలంలోనూ, ఆసుపత్రుల వద్ద హృదయవిదారక దృశ్యాలు కనపడుతున్నాయి. తొక్కిసలాట తరువాత అనేక మంది కనపడకుండా పోయారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మృతదేహాల్లో తమ ఆత్మీయుల కోసం వెతుకుతున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. గాయ పడిన వారిలోనూ కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరగ వచ్చన్న వార్తలు కలవరాన్ని సృష్టిస్తున్నాయి. మరణించిన వారిలో దాదాపు అందరూ పేద, మధ్య తరగతి ప్రజలే కావడం గమనార్హం. నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్ల నుండి విముక్తి లభిస్తుందన్న ఆశతో ఇలాంటి సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన వీరు ప్రాణాలను కోల్పోవాల్సిరావడం బాధాకరం. ఇదంతా దొంగబాబాల కారణంగా జరుగుతున్నదే. ఇలాంటి బాబాలు మనదేశం నిండా వున్నారు. అమాయకత్వం పెట్టుబడిగా వీరంతా వ్యాపారాం చేస్తున్నా పసిగట్టడం లేదు. ఇంతటి విషాదానికి కారణమైన స్వయం ప్రకటిత దేవుడు సూరజ్ పాల్ అకా నారాయణ్ సాకర్ హరి అలియాస్ భోలే బాబా పేరును ఎఫ్ఐఆర్‌లో నిందితునిగా పేర్కొనలేదు. భోలే బాబాపై కనీస నిఘా పెట్టే ప్రయత్నం కూడా చేయలేదు. దీనిని అవకాశంగా తీసుకున్న ఆ 'స్వయం ప్రకటిత దేవుడు' బుధవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైనట్లు వార్తలు వస్తున్నాయి. కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం నుండి, బందోబస్తు ఏర్పాటు వరకు ప్రతిదీ అనుమానాస్పదంగానే కనిపిస్తోంది. గతంలో పోలీస్ శాఖలో కొంతకాలం పనిచేసిన ఈ స్వయం ప్రకటిత దేవునికి లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్లిన చరిత్ర కూడా ఉందని అంటున్నారు. కరోనా సమయంలో 50 మందితో సత్సంగ్ నిర్వహిస్తానని అనుమతి తీసుకుని 50 వేల మందితో ఆ కార్యక్రమాన్ని నిర్వహించి వైరస్ వ్యాప్తికి కారణమైన ఘనత కూడా బాధ్యుడి అంటున్నారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. సామాన్య ప్రజానీకం పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ...సత్సంగ్‌ల పేరుతో వంచన చేస్తున్న బాబాలను కట్టడి చేయాలి. గతంలో ఆశారామ్ బాబా, డేరాబాబాల పాపాలను చూశాం. అయినా ఇంకా ఇలాంటి దొంగబాబాలను నమ్మడం సరికాదు. ప్రభుత్వాల తీరు ఇకనైనా మారాలి. దేవుడి పేరుతోనో, దెయ్యం పేరుతోనో సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి వ్యాపార సామ్రాజ్యాలు నిర్మిం చుకునే ఘరానా వ్యక్తులకు అంటకాగడం మానాలి. తక్షణం భోలే బాబాను అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలి. మూఢత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచ డానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. తనకు తాను భగవంతుడి ప్రతిరూపంగా ప్రచారం చేసుకుంటూ అమాయక జనం ప్రాణాలను పొట్టన పెట్టుకున్న 'భోలే బాబా' బాగోతానికి సంబంధించి అసలు నిజాలు వెలుగులోకి వస్తున్నందున అతడిని వెదికి పట్టుకుని జైల్లోకి తోయాలి. తనను నమ్మే వారిని భోలే బాబా అనేక మూఢ నమ్మకాలతో ముంచేశాడని తెలుస్తున్నది. ముఖ్యంగా తాను నిర్వహించే సత్సంగ్‌లలో ఇచ్చే పవిత్ర జలం తాగితే భక్తుల సమస్యలు తీరిపోతాయనే ప్రచారం చేయించాడు. తన పాదధూళి కూడా పవిత్రమైనదని, బాబా నడిచిన నేలపై మట్టిని తాకినా అదృష్టం వరిస్తుందనే నమ్మకాన్ని సృష్టించాడు. ఇవి నమ్మి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్, హరియాణా, రాజస్థాన్‌తో పాటు ఢిల్లీ నుంచి పెద్ద ఎత్తున జనం భోలే బాబా దర్శనం కోసం వచ్చే వారు. ఇలా వచ్చిన వారంతా మృత్యువాత పడడం మానవతప్పిదంగానే చూడాలి. ఇలా దేశంలో చట్టాలంటే భయం లేకుండా పోవడానికి శిక్షలు పడకపోవడమే కారణం. తప్పులు చేసిన వారికి కఠిన శిక్షలు వేసేలా మన చట్టాలు ఉండాలి. నిర్ణీత కాలంలో విచారణ సాగాలి. అప్పుడే వంతెనలు కట్టేవారు నాణ్యత పాటిస్తారు. తప్పు చేయాలంటే జంకుతారు.

# కాంగ్రెస్ కక్షపూరిత చర్యలు

హనుమకొండ,కాంగ్రెస్ సర్కార్ విపక్షంపపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ బాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు చెప్పుకునేందుకు బాధితులు బీఆర్ఎస్ కార్యాలయాలకు వస్తున్నారని.. అది చూసి కాంగ్రెస్ ఓర్వలేక... పార్టీ కార్యాలయాలను కూల్చివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని నిబంధనల ప్రకారం మేము పార్టీకి కేటాయించామని చెప్పారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా పార్క్ స్థలంలోనే కట్టారని, ఇక్కడి ఎమ్మెల్యే తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, తనపై కూడా అక్రమ కేసు పెట్టాలని చూస్తున్నారని దాస్యం వినయ్ బాస్కర్ అన్నారు. పార్టీ కార్యాలయాల జోలికి వస్తే ఖబడ్దార్.. అంటూ హెచ్చరించారు. తమకిచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రజలే కాపాడుకుంటారని, న్యాయపోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఇటుక పెళ్ల కదిలించినా కూడా హైదరాబాద్‌లోని గాంధీభవన్ కూల్చేస్తామని హెచ్చరించారు. గాంధీభవన్ ఒక్కటే కాదని.. జిల్లా కార్యాలయనూ టచ్ చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. పార్టీ కార్యాలయాలకు భూములు ఇవ్వాలన్న జీవో కేసీఆర్ తెచ్చింది కాదన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ కూడా మాలాగా తీసుకున్నదేనని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జీవోలను అనుసరించే బీఆర్ఎస్ కార్యాలయాలకు అప్పటి తమ ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. పార్టీ కార్యాలయాలను తామేమీ కమర్షియల్‌గా వాడుకోవడం లేదని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ కార్యాలయంలో కొంతభాగం యూనియన్ బ్యాంక్ కు కిరాయికిచ్చారన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేశారని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# బండ్లను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ నిరసనలు

జోగులాంబగద్వాల, గద్వాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత అభిమానులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ ఆందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లగుంట ప్రాంతంలో సరితా తిరుపతయ్య అభిమాని ప్రసాద్ (25) ఏకంగా సెల్ టవర్ ఎక్కి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే టవర్ పైనుంచి దూకేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రసాద్‌కు నచ్చజెప్పి కిందకు దింపే ప్రయత్నం చేస్తున్నారు.

# వాయిదా...

హైదరాబాద్ : తెలంగాణ మంత్రివర్గ విస్తరణ వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణ ఎప్పుడైనా అనుకున్నారు. రేవంత్ రెడ్డి గవర్నర్ ను కూడా కలవడంతో రాజ్ భవన్ లో ఏర్పాట్లు జరగమే తరువాయని ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు మళ్లీ సీన్ మారిపోయింది. ఇప్పుడల్లా మంత్రి వర్గ విస్తరణ లేదని కొత్త మంత్రులెవరూ ప్రమాణం చేయడం లేదని చెబుతున్నారు. దీనికి కారణం హైకమాండ్ నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోవడమే. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటు పీసీసీ చీఫ్ ఎంపికపై పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపారు. ప్రస్తుతం దృష్టి పెట్టాలని పూర్తి స్థాయి బడ్జెట్ పై కసరత్తు చేసి అమలు దిశగా కృషి చేయాలని రేవంత్ కు చెప్పినట్లుగా హామీ ఇచ్చారు. తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం ఆరు ఖాళీలు ఉన్నాయి. ఇందులో నాలుగైదు స్థానాలను భర్తీ చేయాలని రేవంత్ అనుకుంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలకు లేదు.ఆయా జిల్లాలతో పాటు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్న మరికొంత మంది సీనియర్లకు పదవులు ఇవ్వాలనుకున్నారు. కానీ వారికి ఇస్తే సామాజిక, ప్రాంతీయ సమీకరణలు సరిపోవడం లేదు. దీనితో ఇప్పటికిప్పుడు కేబినెట్ విస్తరణ పక్కన పెట్టడం మంచిదని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. ఇప్పుడే పార్టీలో చేరికల అంశం గందరగోళానికి కారణం అవుతోంది. పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నేతల వల్ల ఇప్పటికే క్యాడర్ డిస్టర్బ్ అవుతోంది. ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ చేస్తే పదవులు రాణి వారి వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉందని వేస్తున్నారు. మొదట్లోనే అన్ని పదాలు భర్తీ చేసి ఉంటే ఈ పాటికి అతా సర్దుకునేది. కానీ లోక్ సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచిన వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యతనిచ్చే సంకేతాలు పంపడం కోసం వాటిని ఖాళీగా ఉంచారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో అనుకున్నంతగా ఫలితాలు రాలేదు. పదమూడు స్థానాలు వస్తాయనుకుంటే ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు.తనకు అప్పగించిన టాస్క్ పూర్తి చేశానని తనకు మంత్రి పదవి కావాల్సిందేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు ఇప్పటికే ఆయన సోదరుడు మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయి. ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. పార్టీ కోసం కష్టపడిన వారికి ఇవ్వాలన్నా సాధ్యం కావడం లేదు. ఒక్కో నేత పేరును సూచించడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. అందుకే గతంలో నామినేటెడ్ పోస్టులకు కూడా ఇంకా జీవో జారీ చేయలేదు. హైకమాండ్ వద్ద లాబీయింగ్ చేసుకునే నేతలు కూడా ఎక్కుగా ఉన్నారు.

పిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీ...

పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ఆశావహులు అందరూ ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి సీఎం పదవి ఇవ్వడంతో బీసీ నేతకు పీసీ చీఫ్ పదవి వచ్చే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. పిసిసి చీఫ్ రేసులో మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మధుయాష్కీకి రాహుల్ గాంధీ అండదండలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా ఎదిగారని, ఆయనపై హైకమాండ్‌కు సాఫ్ట్ కార్నర్ ఉందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

హైకమాండ్ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ...

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. పీసీసీ చీఫ్ ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలకు వివరించేందుకు మరోసారి ఢిల్లీ. సాయంత్రం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు సమాచారం.

# సత్వర విచారణ రాజ్యాంగం కల్పించిన హక్కు : ఎన్ఐఏపై ఆగ్రహం



న్యూఢిల్లీ : సత్వర విచారణ రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు బుధవారం ఉద్ఘాటించింది. ఆరోపించిన నేరం తీవ్రతపై సత్వర విచారణ ఉండకూడదని హెచ్చరించింది. నకిలీ కరెన్సీ కేసులో విచారణను జాప్యం చేసినందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఈ)ని తీవ్రంగా మందలించింది. తక్షణ విచారణ దర్యాప్తు లేకుండానే నిందితుడు నాలుగేళ్ల జైలు శిక్షను ఎదుర్కోవాల్సివచ్చిందని అసహనం వ్యక్తం చేసింది. న్యాయమూర్తి జె.బి.పార్థివాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 ప్రకారం త్వరిత విచారణ రాజ్యాంగ హక్కు అని పునరుద్ఘాటించింది. నేరం తీవ్రతను పక్కన పెట్టి నిందితునికి బెయిల్ జారీ చేసింది."మీది జాతీయ దర్యాప్తు సంస్థ. న్యాయవ్యవస్థను అపహాస్యం చేయవద్దు. విచారణ ప్రారంభించకుండానే నాలుగేళ్లు జైలు శిక్ష సరికాదు. నిందితుడు ఎలాంటి నేరానికి పాల్పడ్డాడు.. సత్వర విచారణ పొందే హక్కు ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాంబే హైకోర్టు బెయిల్‌ను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ జావేద్ గులామ్ నబీ షేక్ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. పాకిస్థాన్‌కు చెందిన జావేద్‌ను నకిలీ కరెన్సీ కేసులో ముంబయి పోలీసులు 2020లో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ కేసు విచారణ చేపట్టిన ఎన్ఐఏ.. జావేద్ 2020 ఫిబ్రవరిలో దుబారుని సందర్శించాడని, ఆ సమయంలో నకిలీ కరెన్సీ తీసుకున్నాడని ఆరోపించింది. విచారణలో జాప్యాన్ని సుప్రీంకోర్టు విమర్శించింది. ఈ విషయంలో తన కౌంటర్ అఫిడవిట్‌ను సమర్పించడానికి అదనపు సమయాన్ని కోరడం ద్వారా న్యాయాన్ని అపహాస్యం చేయడమే కాకుండా త్వరిత విచారణ హక్కును పక్కన పెట్టారని మండిపడింది.

జావేద్‌ను నాలుగేళ్ల పాటు విచారణ పేరుతో నిర్బంధించారని, ట్రయల్ కోర్టు ఇంకా అభియోగాలు కూడా మోపలేదని, ప్రాసిక్యూషన్ 80 మంది సాక్షులను విచారించాల్సి వుందని ధర్మాసనం హైలెట్ చేసింది. "అసలు విచారణ ఎప్పుడు ప్రారంభమౌతుంది. ఎప్పుడు ముగుస్తుంది" అని విస్మయం వ్యక్తం చేసింది. ఈ వస్తువులను సమర్పించిన ధర్మాసనం హైకోర్టును పక్కన పెట్టి జావేద్‌కు బెయిల్‌ని అందించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతిఒక్కరికి జీవించే ప్రాథమిక హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను కల్పించింది. వరుస సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సత్వర విచారణ హక్కు ఆర్టికల్ 21లో చేర్చబడింది. కర్తార్ సింగ్ Vs పంజాబ్ రాష్ట్రం (1994) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సత్వర విచారణ హక్కు ప్రాథమిక హక్కు అని నిర్ద్వంద్వంగా స్పష్టం చేసింది. అబ్దుల్ రహమాన్ అంతులే ఆర్.ఎస్ నాయక్ (1992) కేసులో మరో రాజ్యాంగ ధర్మాసనం సత్వర విచారణకు హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో అంతర్లీనంగా ఉందని, సిఆర్‌పిసి 1973లోని సెక్షన్ 309 కూడా ప్రతిబింబిస్తుంది. ఇది దర్యాప్తు, విచారణ, పునర్విచారణ, అప్పీలు ట్రయల్, పునఃపరిశీలన అన్ని అంశాలను కలిగి ఉంటుంది. కేసు విచారణ ఆలస్యం కారణంగా ప్రాసిక్యూషన్‌పై భారం పడుతుందని తెలుస్తోంది.

# పెద్దపులి, చిరుత సంచారం.. భయం భయం!

మర్రిపాడు:నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని కదిరినాయుడు పల్లి పడమరగా పెద్ద బావి ప్రాంతంలో పెద్దపులి, చిరుత పులి రెండు సంచరిస్తున్నాయని మర్రిపాడు డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. జిల్లా ఫారెస్ట్ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఇటీవల కదిరి నాయుడుపల్లి జాతీయ రహదారి కారుపై జరిగిన పులి దాడిఘటన తెలిసిందే. ఫారెస్ట్ అధికారులు అడవిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది ని అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. అడవికి సమీపంలోని గ్రామాల ప్రజలనుఅడవుల్లోకి రాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇక సీసీ కెమెరాల వైపు ఉన్నత అధికారులు మినహా ఎవరు వెళ్లకుండా వన్యప్రాణుల సంచారానికి ఇబ్బంది కలగ కుండా చూస్తున్నారు.

సీసీ పుటేజీ పరిశీలన..

ఇటీవల రెండు రోజుల కిందట కావలి ఫారెస్ట్ సబ్ డీఎఫ్ఓ రాజశేఖర్ సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలించి పెద్దపులి, చిరుత పులి అడవిలో సంచరిస్తున్నాయని ఫారెస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆత్మకూరు



ఫారెస్ట్ రేంజ్ అధికారి శేఖర్ నేతృత్వంలో అడవి సమీప ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామని డీఆర్ఓ రవీంద్ర వర్మ వెల్లడించారు అడవిలోకి జీవాలతో కాపర్లు, ప్రజలు ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండా వెళ్లరాదని అలా నిబంధనలు దిక్కరించిచట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.

# వాయుకాలుష్యం మృతుల్లో 7 శాతం భారత్‌లోనే..



న్యూఢిల్లీ,భారతదేశంలో ప్రధాన పది నగరాలు వాయుకాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్నాయి. వాటిల్లో దేశ రాజధాని ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, పూనె, సిమ్లా, వారణాసి, అహ్మదాబాద్‌లు ఉన్నాయి. ఈ నగరవాసులకు కచ్చితంగా అనారోగ్యాలు తలెత్తడం సహజం. కానీ వాయుకాలుష్యం వల్లే ఈ పది నగరాల్లోని ప్రజలు ప్రతిరోజు సగటున 7. 2 శాతం మంది చనిపోతున్నారని తాజాగా లాన్‌సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ప్రచురించబడింది. ఈ నగరాల్లో కాలుష్య స్థాయిలు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) మార్గదర్శకాల కంటే ఎక్కువగా ఈ అధ్యయనాలు ఉన్నాయి. 2.5 మైక్రోమీటర్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన రేణువుల వల్ల సంభవించే వాయు కాలుష్యం (పిఎం2. 5) కారణంగా ఎంతోమంది చనిపోతుంటారు. ప్రజలు వాయుకాలుష్యం వల్ల చనిపోతున్న రాష్ట్రాల్లో దేశరాజధాని ఢిల్లీనే ముందువరుసలో ఉంది. ప్రధానంగా ఈ రాష్ట్రంలో వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి వెలువడే రసాయనిక పదార్థాల వల్ల వెలువడే కాలుష్యంతో అత్యధిక మరణాలు నమోదవుతున్నట్లు ఈ లాన్‌సెట్ అధ్యయనం కనుగొంది. భారతీయ నగరాల్లో.. ముఖ్యంగా స్థానిక వాయు కాలుష్యమే మరణాలకు కారణమవుతుందని పరిశోధకులు తెలిపారు. అంతిర్జాతీయ ఈ పరిశోధక బృందంలో వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, ఇటీవలి దీర్ఘకాలిక వ్యాధి నియంత్రణ కేంద్రం పరిశోధకులు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం.. గాలిలో సూక్ష్మరేణువులతో కూడిన (పార్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5)) కాలుష్యం సగటున క్యూబిక్‌మీటర్‌కు 15 మైక్రోగ్రాములు నిర్దేశిస్తుంది.. కానీ గడచిన రెండురోజుల్లో పిఎం2.5 కాలుష్యం అత్యధిక స్థాయిలో పెరిగింది. గడచిన 24 గంటల్లో భారత్‌లోని వాయు నాణ్యత ప్రమాణాలు క్యూబిక్‌మీటర్‌కు 60 మైక్రోగ్రాములు నిర్దేశించాయి. దీనివల్ల వాయుకాలుష్యం వల్ల మరణించేవారి శాతం 2.7 శాతం మేర పెరిగిందని పరిశోధకులు తెలిపారు. దేశంలో డబ్ల్యుహెచ్‌ఓ నిర్దేశాల ప్రకారం.. వాయుకాలుష్యం క్యూబిక్‌మీటర్‌కు 15 మైక్రోగ్రాములు కాస్త.. భారత్‌లో 10 మైక్రోగ్రాములు నిర్దేశిస్తోంది. ఇక నగరాల వారీగా వాయుకాలుష్యం వల్ల రోజువారీ మరణాల్లో 0.31 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. అత్యధికంగా వాయుకాలుష్యం వల్ల ఢిల్లీ, బెంగళూరులో రోజువారీ మరణాల పెరుగుదల 3.06 శాతంగా ఉంది. ఇక పరిశోధకులు అహ్మదాబాద్, హైదరాబాద్, కోల్‌కతా, పూనె, సిమ్లా, వారణాసి వంటి నగరాల్లో దీనికోసం 2008 నుంచి 2019 మధ్యకాలంలో రోజువారీగా పెరిగిన 36 లక్షల మరణాలను పరిశీలించారు.

# చిత్తుగా ఓడిన తర్వాత స్క్రిప్టు మారదా కేసీఆర్?

హైదరాబాద్,అపర మేధావులుగా వెలిగిపోతారు. తమకు తిరుగే లేదని మిడిసిపడతారు. తాము మాత్రమే తెలివైనోళ్లుగా భావిస్తారు. వినతులు చెవికెక్కవు. మంచి మాటలు అప్రియంగా మారతాయి. వాస్తవాలు అసత్యాలుగా నమ్ముతారు. అబద్ధాలు అత్యంత ప్రియమైన మాటలుగా మారతాయి. ఇదంతా చదువుతున్నప్పుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గుర్తుకు వస్తారు. అలా రావటంలో తప్పు లేదు. గత ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి తర్వాత కూడా గులాబీ బాస్ తన తీరును మార్చుకోలేదు. ఆయన అదే తీరును ప్రదర్శిస్తున్నారు. కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వానికి కాస్త టైం కూడా ఇవ్వకుండా విమర్శలతో విరుచుకుపడుతున్నారు. పాలనాపరమైన తప్పులు చేసే వరకు ఓపిక పడకుండానే.. తనకు తాను తీర్పులు ఇచ్చేస్తున్నారు. ప్రజలు అసహ్యించుకుంటున్నారని.. ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత నెలకొందని.. ప్రజలు తిరగబడే రోజు దగ్గరకు వచ్చేసిందని.. పిచ్చి చేష్టలతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ఇలా తనకు తోచిన వ్యాఖ్యల్ని చేసేస్తున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు పత్రికల్లోకి వచ్చి.. చదువుకుంటున్న ప్రజలు పెద్దసారు మైండ్ సెట్ ను చూసి విస్మయానికి గురవుతున్న పరిస్థితి. ఇంతకాలం తాము ఎంతో మేధావిగా భావించిన నేత.. మరీ ఇంతలా వ్యవహరించటం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. వాస్తవాల్ని వాస్తవాలుగా చూసినప్పుడు మాత్రమే ప్రజల మనసుల్లో ఏముంటుందో అర్థమవుతుంది. అందుకు భిన్నంగా తనదైన ప్రపంచంలో ఉంటూ.. తనకు అనిపించింది మాత్రమే నిజమని భావించటం వల్ల నష్టమే తప్పించి లాభం ఉండదన్న విషయాన్ని ఆయన మిస్ అవుతున్నారు. ప్రజల అకాంక్షలకు విరుద్ధంగా రేవంత్ పాలన సాగుతుందన్న విషయాన్ని బలంగా నమ్ముతున్నారు కేసీఆర్. ఇదే ఆయనతో వచ్చిన చిక్కుగా చెబుతున్నారు గులాబీ నేతలు. ఇలాంటి తీరుతోనే లోక్ సభ ఎన్నికలకు వెళ్లినప్పుడు.. తెలంగాణలోని ఎంపీ సీట్లలో అత్యధికం తమ సొంతమవుతుందన్న మాటను బహిరంగ సభల్లో చెప్పటం.. తీరా ఫలితాలు చూస్తే.. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలుపు లేకపోవటం చూసినప్పుడు కేసీఆర్ అండ్ కో మీద ప్రజల్లో ఇంకా కోపం తగ్గలేదన్న విషయం అర్థమవుతుంది. అదే సమయంలో.. అధికార బదిలీ జరిగినప్పుడు కొంతకాలం వెయిట్ చేయాలన్న



చిన్న పాయింట్ ను సైతం గులాబీ బాస్ పట్టించుకోకపోవటంతో.. ఆయన చేసే వ్యాఖ్యలకు ఎలాంటి విలువా లేకుండా పోతోంది. విపక్ష నేతగా ఎలా వ్యవహరించాలన్న దానిపై ఆయన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. నిజానికి కేసీఆర్ సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని చూసినప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. కాలం ఆయనకు అవకాశాల్ని తీసుకొచ్చిందే తప్పించి.. ఆయనకు ఆయన సొంతంగా అవకాశాల్ని క్రియేట్ చేసుకున్నది లేదు. కాలం కలిసి రావటం.. పరిస్థితులు ఆయనకు అనుకూలంగా మారటం.. దాన్ని ఆయన అందిపుచ్చుకున్నారు. కానీ.. వాటిని నిలబెట్టుకోవటంలో మాత్రం ఫెయిల్ అయ్యారు. ఒకవేళ.. జాలి.. దయ.. కరుణ లాంటి వాటిని మరింత పెంపొందించుకొని.. అహంకారం.. మితిమీరిన ఆత్మవిశ్వాసం.. అతిశయం.. గర్వం.. ప్రత్యర్థులపైన ప్రతీకారం.. తాను తప్పించి మిగిలిన వారెవరూ అధికారానికి చేరువగా రాకూడదన్న అత్యాశ లాంటివి ఆయన్ను దారుణంగా దెబ్బ తీశాయి. లోక్ సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడిన తర్వాత అయినా ఆయన తనను తాను ఆత్మవిమర్శ చేసుకోవాల్సింది. అందుకు భిన్నంగా.. తన ఊహా ప్రపంచంలో తనకు అనిపించిన అంశాల్నే వాస్తవాలుగా భ్రమిస్తూ.. వాటిని ప్రజలకు అపాదించే ప్రయత్నం చేయటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్న విషయాన్ని కేసీఆర్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని సూచన వినిపిస్తోంది. లేకుంటే.. మరిన్ని ఎదురుదెబ్బలకు ఆయన సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# 7 మండలాలపై 10 ఏళ్లలో పీకిందేంటి హరీశా?

హైదరాబాద్,ఒకటి తర్వాత ఒకటిగా వచ్చి పడుతున్న ఓటముల్ని జీర్ణించుకోలేక సతమతమవుతోంది గులాబీ పార్టీ. వరుస పెట్టి వచ్చిన విజయాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచటమే కాదు.. ఆత్మవిశ్వాసం సైతం వారి ముందు చిన్నబోయిన పరిస్థితి కొంతకాలం క్రితం ఉండేది. ఎంత విజయాలు అదే పనిగా వచ్చి పడితే మాత్రం.. మరీ ఇంత ధీమా ఏంటి? అంటూ విస్మయానికి గురైనోళ్లు ఉన్నారు. సీనియర్.. జూనియర్ అన్న తేడా లేకుండా నోటికి వచ్చినట్లుగా పని చెప్పిన దానికి తగ్గట్లు.. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలైన పరాజయాల పరంపర అంతకంతకూ విస్తరిస్తోందే తప్పించి తగ్గట్లే. ఇవి సరిపోవన్నట్లు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు ఆ పార్టీని మరింతగా ఇబ్బంది పెడుతోంది. ఓవైపు ప్రజల్లో ఆదరణ కోల్పోవటం.. మరోవైపు గతం తాలుకూ తప్పులు వెంబడిస్తూ.. వెంటాడుతున్నాయి. ఎంతలా విడిపించుకుందామనుకున్నా.. వదలని పరిస్థితి నెలకొంది. ఇలాంటి వేళ.. కొత్త తప్పులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవటం అవసరం. అదే సమయంలో.. పాత తప్పుల్ని వీలైనంత త్వరగా కవర్ అయ్యేలా చూసుకోవాల్సి ఉంది. కానీ.. అలాంటి ధోరణి బీఆర్ఎస్ అగ్రనాయకత్వంలో కనిపించని పరిస్థితి. తాజాగా ఏడు మండలాల మీద మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యల్నే తీసుకుంటే.. ఆయన ఇప్పుడు రేవంత్ సర్కారుకు డెడ్ లైన్ విధిస్తున్నారు. ఏపీలో విలీనమైన ఏడు మండలాల్ని వెనక్కి తీసుకురావాలని అడుతున్నారు. అప్పుడెప్పుడో పదేళ్ల క్రితం మోడీతో సంబంధాలు అంత బాగాలేని వేళలోనే.. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలంటే ఏడు ముంపు మండలాల్ని ఏపీలో కలిపితే తప్పించి సాధ్యం కాదని అల్టిమేటం విధించిన నేపథ్యాన్ని మర్చిపోకూడదు. ఏడు మండలాల మీద పలుమార్లు కేసీఆర్ కు సైతం చికాకులు ఎదురయ్యాయి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో.. అదే పనిగా ఏడు మండలాల మీద ప్రశ్నలు అడగటం.. వాటికి సమాధానం చెప్పలేక ఇబ్బందులకు గురయ్యేవారు. ఇలాంటి ఒక సందర్భంలో.. ఏడు మండలాల గురించి మాట్లాడొద్దని.. ఒకసారి కేంద్రం



నిర్ణయించి.. ఏడు మండలాల్ని ఏపీలో కలిపేందుకు డిసైడ్ అయిన తర్వాత.. వాటి మీద ఆశలు వదులుకోవటం మంచిదని కేసీఆరే స్వయంగా వ్యాఖ్యానించారు. అలాంటిది.. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు హరీశ్ రావు సీన్లోకి వచ్చి.. ఏడు విలీన మండలాల్ని వెనక్కి తీసుకువాల్సిందేనంటూ పట్టుబట్టటంలో అర్థముందా? అన్నది ప్రశ్న. నిజానికి 7 మండలాల ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ తిట్లు తినే పరిస్థితి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే ఉంటుంది. గులాబీ పార్టీ సారథ్యంలోని సర్కారు ఉన్నప్పుడే ఏడు మండలాలు ఏపీలో విలీనమైనప్పుడు.. ఇన్నేళ్ల తర్వాత ఏపీ నుంచి తీసుకొచ్చి తెలంగాణలోకి కలపటం అన్నది సాధ్యమయ్యే అవకాశమే లేదు. రాజకీయం కోసం హరీశ్ లాంటోళ్లు ప్రస్తావించి.. కాస్తంత ఆలజడి క్రియేట్ చేసే ప్లానింగ్ ఉంటే.. మొదటగా ఇరుకున పడేది కేసీఆర్ మాత్రమే అవుతారు. రేవంత్ సర్కారును ఇరుకున పెట్టేందుకు ఏడు మండలాల ప్రస్తావన తెస్తే.. తమకే రివర్సులో తిప్పలు ఎక్కువ అవుతాయన్న వాస్తవాన్ని హరీశ్ గ్రహిస్తే మంచిది. హరీశ్ మాత్రమే కాదు.. ఆయన తరహాలో ఆలోచించే బీఆర్ఎస్ నేతలు కాస్తంత తెలివిగా వ్యవహరిస్తే సరి. లేదంటే.. కేసీఆర్ అండ్ కోకే మరిన్ని తిప్పలు తప్పనట్లే.

# పోలవరం ప్రాజెక్టు.. అంతర్జాతీయ నిపుణులు ఫైనల్ గా తేల్చిందిదే!




అమరావతి,ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతున్న సంగతి తెలిసిందే. అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య తీవ్ర మాటల యుద్ధానికి ఈ అంశం కారణమవుతోంది. గతంలో మీ హయాంలో చేసిన తప్పులు వల్లే పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదని వైసీపీ అంటుంటే.. ఐదేళ్లు అధికారంలో ఉండి రివర్స్ టెండరింగ్ తో ప్రాజెక్టును జగన్ గోదావరిలో ముంచారని చంద్రబాబు మండిపడుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే తన తొలి పర్యటనకు పోలవరం ప్రాజెక్టును ఎంపిక చేసుకున్న సంగతి తెలిసిందే. పోలవరంను పరిశీలించి ఉన్నతాధికారులతో సమీక్షించిన ఆయన ప్రాజెక్టు పూర్తికి కనీసం నాలుగు సీజన్లు పడుతుందని.. నాలుగేళ్లు పడుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పోలవరం స్థితిగతులు తెలుసుకోవడానికి అంతర్జాతీయ నిపుణుల బృందం వచ్చింది. ఈ బృందం గత కొద్ది రోజులుగా పోలవరం ప్రాజెక్టును అన్ని కోణాల్లో అధ్యయనం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి కీలక నివేదిక అందజేసింది. పోలవరం ప్రాజెక్టులో దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో మళ్లీ కొత్తదాన్ని నిర్మించాలని నిర్ణయించారు. విషయాన్ని కేంద్ర జలసంఘం ఛైర్మన్ కుష్విందర్ ఓహ్రా స్పష్టం చేశారు. దీంతో పాత డయాఫ్రం వాల్‌కు మరమ్మతులా లేక కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణమా అనే చర్చ ఇక అవసరం లేదన్నారు. ఈ నేపథ్యంలో కొత్త డయాఫ్రం వాల్ ఏ ప్రదేశంలో నిర్మించాలి? ప్రస్తుతం ఉన్న డయాఫ్రం వాల్ కు ఎంత దూరంలో ఉండాలి? ఎలా నిర్మించాలనే అంశాలపై నివేదిక ఇవ్వాలని అంతర్జాతీయ నిపుణులకు సూచించారు. కాగా నాలుగు రోజులుగా పోలవరంలో తాము పరిశీలించిన అంశాలను కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, విదేశీ నిపుణులు... కేంద్ర జల సంఘం ఛైర్మన్ కుష్విందర్ ఓహ్రాకు నివేదిక రూపంలో అందించారు. ఈ నివేదికలో ప్రస్తుతం పోలవరం పరిస్థితి, ఇప్పటివరకు జరిగిన నిర్మాణాలు ఎలా ఉన్నాయి? కాఫర్ డ్యాముల స్థితిగతులు, డయాఫ్రమ్ వాల్ తదితర అంశాలను పొందుపరిచారు. ఈ నివేదిక ఆధారంగాఓహ్రా ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలా నిర్మించాలన్న అంశాలపై నివేదిక ఇవ్వాలని విదేశీ నిపుణులను కోరారు. ఈ సమావేశంలో విదేశీ నిపుణులు డేవిడ్ పాల్, రిచర్డ్ డొన్నెల్లీ, గియాస్ ఫ్రాంక్ డి సిస్కో, సీస్ హించ్ బెర్గర్, రాష్ట్ర ప్రభుత్వ జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ఇంచార్జి చీఫ్ ఇంజినీర్ నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యదర్శి రఘురామ్, కేంద్ర జలసంఘం డిజైన్ల విభాగం చీఫ్ ఇంజినీర్ విజయ్ శరణ్, డిప్యూటీ డైరెక్టర్లు అశ్వనీకుమార్, గౌరవ్ తివారీ తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విదేశీ నిపుణులు నాలుగు రోజుల తమ పర్యటనలో పోలవరం ప్రాజెక్టులో అధ్యయనం చేసిన అంశాలను ఆయనకు వివరించారు. కేవలం ఇక్కడ చూసిన అంశాలు, ఇక్కడి వారి అభిప్రాయాలు, చర్చల ఆధారంగా తుది నిర్ణయానికి రాలేమన్నారు. ప్రస్తుతానికి ఉన్న అన్ని నివేదికలను అధ్యయనం చేసి రెండు వారాల్లోగా మధ్యంతర నివేదిక అందిస్తామని కుష్విందర్ ఓహ్రాకు నిపుణులు చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా ప్రాజెక్టు నిర్మాణంలో ఎలా ముందుకెళ్లాలో ప్రణాళిక రచించుకోవాలని ఓహ్రా సూచించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రాజెక్టు నిర్మాణానికి డిజైన్లు రూపొందిస్తారు. వాటిని విదేశీ నిపుణులకు పంపి, ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆ డిజైన్లకు కేంద్ర జలసంఘానికి పంపి తుది ఆమోదం తీసుకుని పనులు ప్రారంభించాల్సి ఉంటుంది.

# హత్రాస్ ఘటనపై కాషాయ పాలకుల కంటితుడుపు చర్యలు




యూపీ:హత్రాస్ తొక్కిసలాట ఘటన విషయంలో కాషాయ పాలకుల తీరుపై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ తరహా ప్రమాదాలపై ఎన్ని కమిటీలు వేస్తారని ఆర్జేడీ నేత మనోజ్ ఝా ప్రశ్నించారు. రెండ్రోజుల హడావిడి అనంతరం ఈ వ్యవహారంపై అసలు చర్చే జరగదని మనందరికీ తెలుసునని అన్నారు. భారత్ ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో జనం హాజరవుతారని స్థానిక అధికారులకు తెలియదా అని ఆయన నిలదీశారు. దురదృష్టకర ఘటన చోటుచేసుకున్న అనంతరం కంటితుడుపు చర్యలు చేపడుతున్నారని అన్నారు. కాగా, యూపీలోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్‌లో మంగళవారం జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 121కు చేరుకుంది. అనేక మంది దవాఖానాల్లో చికిత్స పొందుతున్నారు. ఘటనపై జ్యుడీషియల్ విచారణకు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. ఈ ఘటనలో నిందితుడు భోలే బాబాపై ఆగ్రా, ఎతావాహ్, కస్‌గంజ్, ఫరూఖాబాద్, దూసా ప్రాంతాల్లో ఐదు లైంగిక దాడి కేసులు నమోదైన విషయం వెలుగులోకి వచ్చింది. 1997లో ఓ కేసులో అరెస్టయి కొన్నాళ్లు జైలు శిక్ష కూడా అనుభవించినట్టు తెలుస్తున్నది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాతనే తన గ్రామంలో ఓ ఆశ్రమాన్ని ప్రారంభించాడు. తనకు గురువు ఎవరూ లేరని చెప్పుకునే భోలే బాబా.. కాషాయానికి బదులుగా తెల్లటి సూటు, బూట్లు, నల్ల కండ్లద్దాలు ధరిస్తూ ప్రత్యేకంగా కనిపిస్తుంటాడు. తనను నమ్మే వారిని భోలే బాబా అనేక మూఢ నమ్మకాలతో ముంచేశాడని తెలుస్తున్నది. ముఖ్యంగా తాను నిర్వహించే సత్సంగ్‌లలో ఇచ్చే పవిత్ర జలం తాగితే భక్తుల సమస్యలు తీరిపోతాయనే ప్రచారం చేయించాడు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com